Regd No. N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧-౦

గోలకొండపత్రిక

౧౦౨౪౧ ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైద్రాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను శ్రావణ బ॥ ౧ (౨౭ ౧౧-౧౩౫౧ ఫ.) గురువారము ● సంచిక ౩౫

మిల్నీ సింధుశాఖలో జపానీయులకు పరాభవము

స్టాలిన్‌గ్రాడు వద్ద రష్యనులు ఎదురొడ్డి నిలచుట

ఈ అగస్టు ౨౦, ౨౫, ౨౬ తేదులలో నానా కేంద్రములనుండి వెడలిన యుద్ధసమాచారములు క్రింద తెలుపబడుచున్నవి.

చైనా

చైనాలో చేకియాన్గు రాష్ట్రంలో ముఖ్యమైన రైల్వే కేంద్రమున్న విమానాశ్రయముల స్థానమున్న అగుచూఇయను, సులంచాన్గను, లిషుంయిని చైనీయ సేనలు మరల వశపరచుకొనినవి. లిషుయినుండి యుద్ధానస్థావను నుండియు జపానీయ సేనలు తరిమి పోయినవి.

కియాన్గ్సి రాష్ట్రంలో నీటూనను పోయాన్గునర స్సుకు తూర్పుతీరమునందు తూచాన్గు పట్టణము ను చైనీయులు ఆక్రమించిరి. హాన్చాన్గుకు ఆగ్నేయదిశలో ౨౦ మైళ్ళదూరములోనుండు చిన్సియాన్ నుండి జపానీయ సేనలు తరిమిపోయినవి.

ఫ్యూక్టెన్గు రాష్ట్రములో ఫ్యూక్టెనునుండి హాంకాకు పోవు రైలుబాటవెంట పోయి చైనీయుల సేనలు యు తావును పట్టుకొనినవి.

ఇంతవరకు చైనీయులు చేకియాన్గు కియాన్గ్సి రైలుబాటలో ౨౦ కిలోమీటర్ల పొడవుగల ప్రాంతమును ఆక్రమించుకొనినారు.

బర్మా

బర్మాకును భారతదేశములోని అస్సాముకు ను మధ్య సరిహద్దువద్ద చేరియున్న జపానీయ సేనలను ముట్టడికొండజాతులవారలు గొరిల్లా పద్ధతులలో పీడించుచున్నారట.

బర్మాలో జపానీయ స్థలాలపై బ్రిటిషువిమానాలు బాంబులను వేయుచుండుట జరుగుచునే యున్నది.

పసిఫిక్ ప్రాంతము

పసిఫిక్ ప్రాంతములో సాలమన్ దీవులలో దిగిన అమెరికను సేనలు ఆరుదీవులను ఆక్రమించినవి. అమెరికా సంయుక్తరాష్ట్రములవారు గ్వాడల్ కెనాల్ దీవిలో ఉంచిన గస్తువిమానాలు నాలుగు జపానీయ డిస్ట్రాయరు నౌకలను చూచినవి. అనా కలుకాంతాఘసెల్ దీవియొక్క తూర్పుకొసనరి దగుచుండు జపానీయులు గమనాకల కోరకై ఖాళోలను ఉద్దేశించినట్టి సామగ్రులను తీసికొని పోవుచున్నట్లు కనిపించినవి. అమెరికనువిమానాలు ఆ నౌకలపై దెబ్బలను వేసినవి. అప్పుడు పెద్ద డిస్ట్రాయరునౌక మునిగిపోయినది. మరొకటి దెబ్బలచే చెడిపోయినది. అది బహుశా మునిగిపోయి యుండవచ్చును. మొత్తముమీద డిసెంబరు నెలలో అమెరికావారి పెర్లహార్బరుపై జపానువారు దెబ్బలను వేసినది మొదలుకొని ఇంతవరకు జపానీయులవి ౨౧ డిస్ట్రాయరు నౌకలు నష్టముగా మునిగిపోయినవి. ౧౦ బహుశా మునిగిపోయి యుండవచ్చునని తలచబడుచున్నది. కాంతాఘసెల్ దీవి గ్వాడల్ కెనాలుకు వాయువ్యదిశలోనుండు న్యూజార్జియాకు తూర్పుననున్నది.

న్యూగినీలో పోర్టుమోర్స్బీ పొపురా మీదుగా పోవుచిన్న అడవిబాటలో నుండు కొకోడకు చుట్టునను జపానీయ సేనలకును ఆస్ట్రేలియా పక్షము వారి సేనలకును పోరాటము సాగుచున్నది.

న్యూగినీలో మిల్నీ సింధుశాఖవద్ద దిగిన జపానీయ సేనలు పోరాటమును సాగించుచునే యున్నవి. ఈ జపానీయ సేనలకు క్రొత్త సహాయ సేనలు వచ్చి చేరినవి.

మిల్నీ సింధుశాఖలో జపానీయులు సాగించుచున్న యుద్ధమునొక్క ఉద్దేశ్యమేమిటను విషయమున అనేకమైన ఊహలు చేయబడుచున్నవి. అందులో ఈ మిల్నీ సింధుశాఖకు ౨౦౦ మైళ్ళదూరములో వాయువ్యదిశయందు పోర్టుమోర్స్బీని స్వాధీనపరచుకొనుటకు మిల్నీ సింధుశాఖ ఒక మెట్టుగానుండునని ఒక ఉద్దేశము. అదినిజమే అయియుండవచ్చును. ఉద్దేశ్యము నిజముగ ఏదియైనను ఈక్రింద చెప్పబోవు ప్రయోజనములు మాత్రము కలుగుచున్నవి. మిల్నీ సింధుశాఖ జపానువారికివశమైనచో వారలు ఆస్ట్రేలియాదేశమునకు ఇప్పటికంటె ౧౦౦ మైళ్ళ సామీప్యము చేరినవారగుదురు. మరియు న్యూగినీ దీనికి ఉత్తరతీరమంతటిపైనను వారలకు ప్రతిబంధకములు ఏర్పడకయుండును. మిల్నీ సింధుశాఖలో ౨౦ విమానముల స్థానము ఏర్పాటుచేసికొనినచో ఆస్ట్రేలియా ఈశాన్యదిశలో ౩౦౦ మైళ్ళదూరములోనుండు టౌన్స్విల్ ఒక్కసారిగా ౧౫౦ మైళ్ళదూరము ప్రయాణముచేసి జపానీయ విమానాలు పోయి బాంబులువేయగలిగినంత చేరువ యగును.

ఇకవిమానాల దాడుల సంగతి. మిల్నీసింధుశాఖలో జపానీయుల స్థావరాలపై ఆస్ట్రేలియా పక్షపు విమానాలు బాంబులను వేయుచునే యున్నవి. బూనా, రాబౌలు, సాలమన్ దీవులలోని బూకా ఓడరేవులపై ఆస్ట్రేలియా మిత్రమండలి విమానాలు అగస్టు ౨౫ నాడు బాంబులను వేసినవి. అంబోయినాలో వారివిమానాలు ఒక క్రూయిజరునౌకపై దెబ్బలను వేసినవి.

ఈ అగస్టు ౨౨ వ తేదిన అమెరికా సంయుక్త రాజ్యపు అధ్యక్షుడగు రూజ్వెల్టుగారు తానును న్యూజిలాండు ప్రధానియు కలిసి అమెరికా సంయుక్త రాజ్యమునుండి యుద్ధసామగ్రులతోనిండిన నౌకలు ఆస్ట్రేలియా న్యూజిలాండులకు చేరుటకు తగినపరిస్థితి ఏర్పడుటకై పనిచేయుచుంటిమనిరి.

మధ్య, సమీపప్రాచ్య ప్రాంతము

మధ్యప్రాచ్య ప్రాంతములో ఉత్తర ఆఫ్రికా యుందు ఎడారియుద్ధంలో బ్రిటిషు గస్తుసేనలు మరదవమునకు అక్కడి జర్మనీయుల స్థానాలపై బ్రిటిషు విమానాల దాడులను చెప్పదగినవిశేషములు గానిలేవు. మధ్యధరాసముద్రములో క్రీటు మున్న గురుదేశమువద్ద పోవుచుండు జర్మను నౌకలపైనను, వాటితోడుగా పోవుచుండు జర్మను యుద్ధనౌకలపైనను బ్రిటిషువిమానములు దెబ్బలను వేయుచు నష్టములు కలిగించుచున్నవి. బ్రిటిషు జలాంతర్గామి నౌకలు ఈ మధ్యధరాసముద్రములో ఒక పెద్ద చమురునౌకను, ఒక పెద్దసామగ్రినౌకను ముంచివేసినవి.

అగస్టు ౨౫ వ తేదిన ఈజిప్టులో కైరో ప్రాంతమునందు బాంబులువదలబడెను. దిగువ ఈజిప్టునందు చాలభాగమునను దిగువ ఈజిప్టులోని రాష్ట్రములలోను శత్రువిమానాల రాకను గురించిన సూచనలు చేయబడినవి.

రష్యా

రష్యాలో స్టాలిన్‌గ్రాడువద్ద రష్యను సేనలు జర్మను సేనల పురోగమనము ఎదురొడ్డి ఆపగలుగుచున్నట్లు ఈ సారి వార్తలు తెలుపుచున్నవి. ఒకటి రెండుసార్లు జర్మను సేనలు రష్యనుల శిబిరాలలోనికి దూరగలిగినను అట్లు దూరిన సేనలు గతి స౦టలో పడినట్లు ధ్వంసమైనవి. స్టాలిన్‌గ్రాడునగరముపై జర్మను విమానాలు భీషణమైన దాడులను జరుపుచున్నవి. అక్కడి భవనవిశేషములు ధ్వంసము చేయబడియున్నవి. క్యూబన్ ప్రాంతములో కూడ రష్యనుల ప్రతిఘటన హెచ్చినవి.

మాస్కో రంగములో రష్యనులు క్రొత్తగా ప్రారంభించిన దండయాత్ర చురుకుగా సాగుచున్నది. రెజెవ్ పరిసరములలో ఇప్పుడు పోరాటము జరుగుచున్నది. ఆనగరములోనికి కొన్ని రష్యను సేనలు చేరగలిగినవి. రెజెవ్‌కు ౨౦ మైళ్ళదక్షిణములో నుండు మై కొవా పరిసరములలోకూడ పోరాటము జరుగుచున్నది. రష్యనులు ఈ రెండుమూడురోజులలో జర్మనులనుండి ౧౧ స్థావరాలను పట్టుకొనినారు. జాటీ స్థావరమునుండి జర్మనులు వెనుకకు తరిమివేయబడినారు. కాలినిన్ వైపునను కాలుగా వైపునను కూడ రష్యనులకు మంచి అభివృద్ధి కనిపించుచున్నది.

లెనిన్‌గ్రాడురంగములో జర్మనులు ఆడోగా సరస్సు ప్రాంతమున చేసికొనియున్న సన్నాహములను నాశముచేయుటకై రష్యనులు క్రొత్తదండయాత్ర ప్రారంభించినారు.

బ్రిటిషుప్రభుత్వమునందు నౌకాశాఖమంత్రియగు అలెగ్జాండరుగారు అగస్టు ౨౫వ తేదిన ఇట్లు చెప్పినారు "ఇప్పుడు విమానములను, ట్యాంకులను, ఓడలను, పరికరములను తయారుచేయుట లో మిత్రమండలిపారిశ్రామికులు తమ శక్తిని సంపూర్ణముగ రష్యాకు సహాయ్యముకై ఉపయోగించుచుండవలసి యున్నది. రష్యనులకు పరిస్థితి విషమించినచో ఇప్పుడేర్పడిన క్లిష్టస్థితినిబట్టియు మనకు, స్వాతంత్ర్యమునకును గొనిపోవు మార్గములో క్రొత్తమార్పు గానవచ్చును."

యూరోపుఖండ ప్రాంతము

అగస్టు ౨౫ వ తేదిరాత్రి జర్మనీయొక్క తూర్పు, ఉత్తరభాగములపై రష్యను విమానాలు దాడులను చేసినవి. ఎ. బ్రిటనుపై జర్మను విమానాల దాడులను, జర్మనీపైనను, జర్మనీ వారి ఆక్రమణలోనుండు ఇతర యూరోపీయు రాజ్యాలపైనను బ్రిటిషు విమానాల దాడులును రాత్రి వేళల జరుగుచు వచ్చుచున్నవి. అమెరికావారి విమానాలు అగస్టు ౨౫వ తేదిన బెల్జియం పై దాడులను చేసినవి.

జర్మనులాక్రమించిన యూరోపీయు రాజ్యాలలో ప్రజల అసంతృప్తిని గురించియు నాజీలకు వ్యతిరేకముగ అల్లరిచేయుచున్న వారలకు జర్మనులు విధించుచున్న క్రూరదండనలను గురించియు వార్తలు కనబడుచు వచ్చుచున్నవి.

అమెరికా ప్రాంతము

అమెరికా సంయుక్త రాజ్యపు అధ్యక్షుడగు రూజ్వెల్టుగారు అగస్టు ౨౫ వ తేదిన పత్రికల వారలకు చెప్పినరెండు విషయాలు గమనించదగినవి. అమెరికావారి యుద్ధరంగాలకు కావలసిన సామగ్రులను పంపుటకై నౌకలు చాలక పోవుటవల్ల ఆస్ట్రేలియా, న్యూజీలాండులనుండి అమెరికాకు వచ్చు మాంసమును తగ్గించుకొనుచున్నారు. ఇట్లు వారానికి ఒకరోజు మాంసము లేకుండ అమెరికనులు గడుపవలెనని రూజ్వెల్టుగారనినారు. ఇందువల్ల ౪౦-౫౦ కోట్ల పౌండ్లు మిగులుచున్నదట.

ఇంకొకవిశేషమేమనగా స్పెయిను యుద్ధంలో అంతర్యుద్ధంలో చిక్కుకొనియున్నట్లుగానే స్పెయినుకు అత్యంత రక్షోభ [సివిల్ వార్] కలుగ గలిగినదనియు అనుకొన్నట్లైతే అమెరికాఖండము సహాయము చేయవలెననువిషయమును తాము లోచించుచున్నారని రూజ్వెల్టుగారు చెప్పిరి.

అమెరికాలో సేనకు ముంచితరిపీకులు పొందినవారలుదొరకుట నానాటికి దుర్ఘటమగుచున్నదట. అందువల్ల అమెరికా సేనకు సంబంధించిన ఒక పెద్ద అధికారియగు బి-బి-సోమర్ వెల్ గారు అగస్టు ౨౫వ తేదిన అమెరికాలో నివసించుచున్న వారు తమ ఆహారవిషయాలను తగ్గించుకొనవలెనని కోరినారు.

అగస్టు ౨౦, ౨౧వ తేదుల వార్తలు

చైనాలో చేకియాన్గు రాష్ట్రములో చైనీయ సేనలు జపానీయులను తరుముకొనుచు మూషియాన్గును దాటి ౨౦ మైళ్ళదూరము పోయినవి. కియాన్గ్సి రాష్ట్రములో హాన్చాన్గుకు ౧౫ మైళ్ళదక్షిణములో నుండు లియున్గాన్గు జపానీయ సేనలు పట్టుకొని హాన్చాన్గు పరిసరములకు సమీపముననున్నవి.

పసిఫిక్ ప్రాంతములో న్యూగినీలో మిల్నీ సింధుశాఖవద్ద ఆస్ట్రేలియా వారి సేనలను నాశముచేసి తప్పించుకొని జపానీయ సేనలు మాత్రము పారిపోయినవి. కొకోడా ప్రాంతములోని అడవులలో జపానీయ సేనలతో ఆస్ట్రేలియను సేనలు పోరాడుచున్నవి. సాలమన్ దీవులలోకూడ పోరాటము జరుగుచున్నది. అగస్టు ౨౫ వ తేదిన జపానీయ విమానాలు గ్వాడల్ కెనాల్ లో దిగిన అమెరికను స్థావరాలపైనను, డార్విను పైనను దాడులను చేసినవి. రాబౌలుపై ఆస్ట్రేలియా పక్షము వారి విమానాలు దాడులను చేసినవి.

మధ్యప్రాచ్యము నందు క్రీటు సమీపములో కిరోట్టోలో ఒక చిన్న బ్రిటిషు మిత్రమండలి సేనదిగుటకు యత్నించెనని ఇటాలీయ ప్రభుత్వము వారి ప్రకటనలో తెలుపబడినది.

రష్యాలో స్టాలిన్‌గ్రాడురంగమందు జర్మనులు ముందుకుపోవుటకు ప్రయత్నించినపుడు మరల రష్యనులచే వెనుకకు తరుమబడినారు. నల్లసముద్ర తీరమందు ఒక చోట జర్మను సేనలు ఓడలలో దిగుటకై యత్నించియుండివచ్చి అగస్టు ౨౬ వ తారీకున యత్నించగా తీరమందుండు రష్యనులు తిరుగులేని ఆ సేనలపై ప్రేల్చి వాటిని సముద్రంలో ముంచివేసిరి. రష్యావారు మరొక జనవివాసస్థానమును పట్టుకొని, ప్రొఖ్లాడ్నీ, మోజ్డోకు ప్రాంతమునుండి జర్మనులను తరిమివేసినారు. స్టాలిన్‌గ్రాడ్‌కు వాయువ్య దిశలో జర్మను సేనముందుకు పోజాలకయే యున్నది. మాస్కోరంగంలో రెజెవ్ వద్దను జాక్సో వద్దను పోరాటము జరుగుచున్నది. ఈ రంగంలో రష్యావారు మరొక స్థానమును పట్టుకొనినారు.

ఫ్రాన్సులో పారిస్ ప్రాంతము స్థాపించ యత్నించుచుండిరను నేరానికై ౧౦ మంది ఫ్రెంచి ప్రజాతీయులు మార్షలీ మతకోర్టు వారిచే మరణదండన విధించబడినారు. వారందరు గొప్ప గొప్ప దౌర్జన్యములను చేసినవారని ఆరోపణ చేయుబడినది.

మధ్యప్రాచ్యము, ఆఫ్రికా పశ్చిమ ప్రాంతములలో ఇప్పుడు ఉగాండాలో ఫ్రెంచి సేనలో ౨౦౦౦౦ మంది ఉన్నారట. ఇంతేకాక నౌకలలో కొందరు ఈ పక్షము వారలు పనిచేయుచున్నారట. ౨౦౦ మంది విమానాలలో పనిచేయుచున్నారట. ఈ సేనకు సంబంధించినవారు లెంతమందో ఉండినప్పటికిని. ౫౦౦౦ మంది నావికులు, ౫౦ మంది వైమానికులు యుద్ధములో ఇంతవరకు హతులైనారట. ఈ సమాచారమును ప్రకటించిన అధిపతియగు జనరల్ డిగాల్ బెరూటులో అగస్టు ౨౦వ తేదిన పత్రికలవారితో చెప్పినారు.

అల్బేనియాలో ఇటాలీయ గవర్నరు జనరలు అగుము తెటిగారిని ఒక అల్బేనియా విద్యార్థి చంపనుద్దేశించి అగస్టు ౨౫వ తారీకున ఒక బాంబువేసెను. ముతెటిగారికి దెబ్బతగులలేదు. కొని వారి అధికారులు ఇద్దరుచచ్చిరట. అవిద్యార్థినికూడ ఇటాలీయాధికారులు పట్టుకొని పిదపచంపివేసిరి.

అమెరికాలో బ్రెజిల్ అయినను కూడ రేపు నుప్రకారము అమ్ముటకు యుద్ధోత్పత్తి సంఘము వారు తీర్మానించినారట.

అట్లాంటిక్ సముద్రంలో జర్మను జలాంతర్గాముల ఉపద్రవముతో పోరాడుటయందు అమెరికావారినౌకలకు బ్రిటిషువారివిమానాలు సహాకారము చేయుచున్నవి.

ప్రచురణమానినపత్రికలు

అహమదాబాదు అగస్టు ౨౫-

బొంబాయిలో ప్రసిద్ధమైనను గుజరాతీ దినపత్రిక యగు "జన్మభూమి" యొక్క ప్రచురణము ఈసారిమంచి నుంచికొంతకాలమువరకు ఆపివేయబడుచున్నది. అ-ప్రె.

క్రొత్తఢిల్లీ అగస్టు ౨౧.

ఇక్కడినుండి వెలువడు తేజ్ (ఉర్దూ) అర్జున్ హిందీ అనురెండు దినపత్రికల ప్రచురణము, ప్రభుత్వమువారు పత్రికల విషయమునిర్ణయించిన కొత్త నియమాలనుగురించి ప్రకటన ఉండిన పటమును పత్రికలో ప్రకటించుటకు కొంతకాలమువరకు అవి ఆయుంచుటకు నిశ్చయించినారు.

ప్రత్యేకస్థలములను ఖాళీచేయుట ఉత్తరువులను జారిచేయ మిలిటరివారికి అధికారము

ఢిల్లీ అగస్టు ౨౦.

శత్రువులు ఇండియాలో యుద్ధము ప్రారంభించినప్పుడుగాని యుద్ధము ప్రారంభించునున్నట్లు కనిపించినపుడుగాని ప్రాంతములలోని ప్రజలు ఖాళీచేయవలెనని కోరు ఉత్తరువులను చేయవలసినప్పుడు సైనికులను డివిజనలు జిల్లాలు బ్రిగేడుల ప్రాంతములకు ఉంచబడినవారికి సేనానాయకులుగా నున్న వారికి అట్టి ఉత్తరువులను చేయుటకు వారికి ఇండియా ప్రభుత్వంవారు ముందుగా క్రొత్తగా అధికారమునిచ్చినారు. ఈ అధికారమునుయుపయోగించు నధికారులకు పోయినచో, వెంటనే ప్రజలను ఆయాప్రాంతములనుండి పంపివేయుట అవసరమగునట్టి పరిస్థితి కలిగినప్పుడు అధికారులు సహాయమునకు రావలెనని వారికి ఇట్టి పరిస్థితులు కలిగినప్పుడు మాత్రమే సేనానాయకులు అధికారమును ఉపయోగిస్తారు. వాటిని వెంటనే మిలిటరీవారికి పంపుదురు. అ-ప్రె.

సేవాగ్రామంలో అరెస్టులు

వర్ధా అగస్టు ౨౦.

సేవాగ్రామములో గాంధిమహాత్ముని ఆశ్రమములో నుండు మన్నాలాల్ మా., మహావీర్ సింగు, మన్ సింగు రతన్ భాయ్ గారలు మన్నవర్ధాలో అరెస్టు చేయబడినారు. (అ-ప్రె-)

లూధియానా అగస్టు ౨౧-

ప్రసిద్ధుడైన కాంగ్రెసు సేవకుడు మౌల్వీ అలీ మహమ్మదు హబిబ్ గారును సదర్ మహమ్మదు అను వాంటేటువారు అరెస్టుచేయబడినారు.

ధరణ్ సింగు అను పేరుగల సర్దార్ సుర్ బక్ష్ సింగుగారిబంధువు అరెస్టుచేయబడినాడు.

దేశనాయకుల ఆరోగ్యము

బొంబాయిప్రభుత్వప్రకటన

బొంబాయిప్రభుత్వమువారు గాంధిమహాత్ముని గురించియు ఇప్పుడు భారతరక్షణనియమాల క్రింద బంధితులైయున్న కాంగ్రెసు కార్యసమితి సభ్యులను గురించియు ఈక్రింది ప్రకటనను ఆగస్టు ౨౦వ తారీకున గావించినారు-

"గాంధిమహాత్ముడు ఒక ఖాన్గీయింటిలో నుంచబడియున్నారు-అక్కడ వారి సౌఖ్యమునకు అవసరమైనదంతయు, వారికవసరమైన ఆహారము తో కూడ యివ్వబడుచున్నది- వారిపత్నియు వారి వైద్యసలహాదారునితో పాటు మరికొందరు వారితో ఉంటున్నారు-

కార్యసమితి సభ్యులనుకూడ కొన్ని సదుపాయములతో నుంచియున్నాము- వారలకు అవసరములైన సౌకర్యములన్నియు ఒసగబడుచున్నవి- వారిలో ఒక డాక్టరు-యం.పి- వైద్యాధికారి పరీక్షించుచుండు టకేర్పాటున్నది- వీరలకు దరికిన వార్తాపత్రిక లీయబడుచున్నవి- వారల కుటుంబములోని వారలకు వారలక్షేమ సమాచారములను గురించి లేఖలనువ్రాసికొనుచున్నారు.

సావర్కరుగారి

రాజీనామా ఉపసంహరణ

అఖిల భారత హిందూమహాసభయొక్క కార్యసమితి సభ్యులను అన్నిరాష్ట్రీయహిందూమహాసభలవారు కలిసి ఏకగ్రీవముగా కోరుటవల్ల శ్రీయుతవి.డి. సావర్కరుగారు అఖిలభారత హిందూమహాసభయొక్క అధ్యక్షత్వమునకు రాజీనామానిచ్చినారు-

---

వివాహాల సత్యాగ్రహము

సూరత్, ఆగస్టు ౨౯

గాంధిమహాత్ముని ఇతర కాంగ్రెసు నాయకుల యొక్క విడుదలయగువరకు తమ వివాహములను జరుపుకొనమని ఇక్కడి యువకులు కొందరు ప్రతిజ్ఞచేసినారు.

రాజాబహద్దరు గారి

జన్మదినోత్సవం

రాజాబహద్దరు వెంకటరామారెడ్డి గారి జన్మదినోత్సవమును హైద్రాబాదునగరములో మరికొన్ని తావులలో ౨౩ ఆదివారం నాడు చేసిరి- రెడ్డి హాస్టలులో సాయంత్రము ౫గంటలకు జరిగెను- అబిడ్షాపుల లోని కళాశాలలో రాజాబహద్దరు ఫోటోలు అలంకరింపబడినవి- ముందు గాంధీ విగ్రహము చదువుచున్నారు-మున్నటి సభకు శ్రీ మాడపాటి హనుమంతరావు గారధ్యక్షత వహించిరి- బాలికలు పాటలు పాడిరి- తర్వాత శ్రీ కృష్ణస్వామి ముదిరాజు గారు రాజాబహద్దరు గారి సద్గుణములను వారి సేవలను గురించి హిందీలో వక్కాణించి వారి ఫోటోపటమును ఆవిష్కరించిరి- ఆర్యసమాజ ఉపదేశకులు రాజాబహద్దరు గారిని గురించిన హిందీ లోని పద్యములను పాటలను రచించి శ్రావ్యముగా గానము చేసిరి-ఆపాటలు హైస్కూలులలో ముద్రించి పంచి పెట్టబడినవి- తరువాత రాజాబహద్దరు గారు హాస్టలుకు సహాయము చేయుచున్న దాతలను గుర్తించి సత్కరించిరి- వారిని సభ్యులు కరతాళ ధ్వనులతో అభినందించిరి కృతజ్ఞతలు తెల్పిరి-

ఆ దినమే ఆదివారము సాయంత్రము ౬-౩౦ గంటలకు నారాయణగూడలోని రెడ్డి బాలికల పాఠశాలలో శ్రీ అంజనేయులు శాస్త్రి గారి ఆధ్వర్యమున జన్మదినోత్సవము శ్రీ ముత్యాల డాక్టర్ రంగాచారి గారి ఆధ్యక్షతలో కావించిరి-ఆచటికిని రాజాబహద్దరు గారును మరి హనుమంతరావు గారును ప్రతాపరెడ్డి గారు కృష్ణస్వామి ముదిరాజు గారును నాంపల్లి నారాయణరెడ్డి గారును, కేసరి సత్యనారాయణ మున్నగువారు విచ్చేసిరి- బాలికలు స్తుతిపాటలు పాడిరి, దేశీయ కీర్తనలు కూడా పాడిరి-కొందరు బాలికలు పద్యములను శ్రద్ధతో చదివి సమర్పించబడెను- డాక్టరు రామస్వామి గారు రాజాబహద్దరు గారి సేవలను గురించి ముచ్చటించిరి-రాజాబహద్దరు గారు శ్రీమతి నాగరత్నమ్మ గారు సంస్కృత శ్లోకములను పఠించిరి- రాజాబహద్దరు గారు డాక్టరు రంగాచారి గారు ప్రసంగించి చింతనను సూచించి వారి ఆరోగ్యము బాగుండవలెనని కోరిరి-దుర్గాబాయి అధ్యక్షులు డాక్టరు రంగాచారి గారు తామిద్దరు ఉత్సవ నిర్వాహకులను పేరుపేరున ప్రశంసించి విందు నిచ్చిరి-

---

కొన్ని విశేషములు

భారతదేశమును జయించినవిధము

పుదుచ్చేరిలో పబ్లిక్ లైబ్రెరీలో లాబూర్డొనాయిస్ గారు జెయిలులోనున్నపుడు రచించిన స్వీయచరిత్రి యున్నది- వారు ఆచరిత్రను రచించుటకు చిరిగిన వ్రాతలు కాగితములుగాను, కాఫీని రాగ్రా కాచిగానుండుకొన్నారు- కలము గానువాడిరి- ఇంతకంటె విపరీతకరమైన స్థితిలో నలోకపుస్తకము రచించబడి యుండలేదు- ఈ గ్రంథమును రచించి ఈ రకముగా ఫ్రెంచిజాతీయుడు ఇంగ్లీషువారికి అందజేసిన జ్ఞానమునకు భంగము కలిగించుటకిష్టపడలేదు- అందువల్లనే ఆయన ఫ్రాన్సునుండి తిరిగివచ్చిన తర్వాత జెయిలులో వేయబడెను, భారతదేశమును ఆంగ్లేయులు జయించినవిధమును తెలిసికొనగోరువారలు ఆకీలకచరిత్రను ఇంకను అటువంటి గ్రంథములను చదువవలెను- ఎందుకనగా ఇంగ్లీషువారలు రచించిన గ్రంథముల లో యథార్థవిషయాలను జాతీయపక్షము అనుపూయుట జరుగుచుండును-" ...లాలా

హిరియన్ త్సాంగ్ ఉపవాసము

"హిరియన్ త్సాంగ్ జీవితములో ఉపవాసమును గురించి ఒకకథగలదు- తుర్ఫాన్ రాజు ఒకటాయొక్క ఆతనికిష్టుడై అతనికి ఆసాధారణ గౌరవము చేసి అతిదూరదేశయాత్ర పోకుండ చేయదలచెను- కానీ అతడు పోవలెనని కృతనిశ్చయుడై యుండుటగాంచి ఆ రాజు అతనిని బలాత్కరించినిలిపెను- హియన్ త్సాంగ్ అప్పుడు ప్రాయోపవేశము చేసెదనని బెదరించెను-అతడు సమకాయముకొరకై నిశ్చలముగ కూర్చుండెను మూడు రోజులవరకు ఒక్క నీటిబొట్టు కూడా ముట్టలేదు కొలది నాలుగవరోజు అతని యాచార్యపరిశ్రమ వ్యర్థమగుచున్నదని రాజు గ్రహించెను- ఈ కఠోర దర్పఫలితము ఆ రాజుపై పడి అతని మార్పు చెప్పకొనెను" బుద్ధుని విగ్రహము యమములందు ఆ రాజు తన అతిథిని పోనిచ్చెదనని ప్రమాణముచేసెను- అప్పుడుగాని హియన్ త్సాంగ్ భుజించలేదు-,,

—ఆర్. యస్. పండిత్.

దేశీయులకు విద్యాబోధ

"భారతదేశపు పూర్వపరిపాలకులు ప్రజలను విద్యావంతులనుచేయుట చాల ముఖ్యమని తలచియుండిరి- దానికి ఉదాహరణము బొంబాయిగవర్నరుగానుండిన సమయములో మౌంటుస్టువర్టు ఎల్ఫిన్స్టను గారికిని మహారాష్ట్రయుద్ధములో జానలొఅగవర్నరుగారికద్ద పనిచేసినట్టి లెఫ్టినెంటు- జనరల్ బ్రిగ్సు గారికిని జరిగినసంభాషణలో లభించగలదు- అసైనికాధికారుడిట్లనినాడు: 'వారిగురించి మనలో ఒకమూల కెళితే గమనించగా, మహారాష్ట్ర గ్రంథము ఒకటి కనిపించెను- అదిఎందుకనిచెప్పవచ్చు వారి నరిగితిని- ఈ దేశమువారిని విద్యావంతులుచేయుటకని వారు చెప్పిరి- అట్లయినచో మీరు బొంబాయికవర్నరు గారు అధికారము ప్రారంభించినారన్నమాట అనిచెప్పితిని అందుకువారు అన్ని పరిస్థితులలోను తామువారల యొక్క కర్తవ్యమని అనిరి-" జవాబిచ్చిరి-

సర్. సి. వై. చింతామణి-

("హిందూ" పత్రికనుండి)

సికింద్రాబాదు బొలారంలోను సిద్దె యింగ్లీషు మిలిటరీకి అంగడ్లలు, టమాటాలు, కాలీ, బీట్, కారట్, మున్నగునవి కావలెను- వాటిని ప్రతివారున్నాకతన పెరట్లలోను బయలు స్థలాలలోను పండించినచో లాభంపొందుతారు-మరియు యితర కూరగాయలను గూడా భూమికలవారు ఎక్కువగా పండించవలెను- ఎచ్. ఇ. హైనెస్ ప్రాయివేటు వారు తమబంగ్లాలో కూరగాయలను పండించుచున్నారు- అని సికింద్రాబాదులో ప్రభుత్వమువారు ప్రచారము చేయుచున్నారు.

గద్వాల

వరలక్ష్మీ మెమోరియల్ థియేటర్

చిన్ననాటనుండి నాటకాలో కిన్ని పైగా పరిచయము కలిగిన మాకు నాటకరంగాభివృద్ధికి గావలసిన సర్వస్వము కూడా తీసికొని వచ్చినాను.

రెండుసంవత్సరముల క్రితం గద్వాల్ సంస్థాన శ్రీ సర్వారెడ్డి గారు ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ పెట్టి పనిచేయాలని సన్నాహం చేసినారు- ఇప్పట్లో కొన్ని కారణాలవల్ల అది ఆగిపోయినందుననూ అంతలో ప్రసిద్ధిగాంచిన పట్టాభిషేకమహోత్సవాలువచ్చినప్పుడు అప్పుడు మా రాధాకృష్ణనాటకం గద్వాల్ సంస్థానంలోవున్న అమ్మాయిలచే తర్ఫీదు చేసి వేసి ప్రదర్శించినాము. ఈ రూపే

డాక్టరు కావలయును

ఉత్రమిలో యుండు పంచాయితీ ధర్మవైద్యశాలకు యోగ్యతగల అల్లోపతిక్ ముల్కీ-డాక్టరు నెలకి ౯౦ రూపాయీల వేతనముపై కావలయును- సొంతప్రాక్టీసు పెట్టుకొనగూడదు. అవసరమైనచో అభ్యర్థులు తమసొంతవ్యయముతో స్వయముగావచ్చి కలియుటకు సిద్ధముగా యుండవలయును- దరఖాస్తులు ఈక్రింది వారిదగ్గరికి ౧౦ ఆబాన్ ౧౩౫౧ ఫసలీ లోగా చేరవలయును.

కార్యదర్శి, పంచాయత్
ధర్మవైద్యశాల
స్టేషను ఉత్రమి N.S.R

---

౧ శ్రీరాణీ సర్కారువారికి వెల్లడించినవారిదయ పూర్ణముగ కలిగి కార్యసాధనకు సహకారులుగు దనిఎంచి శ్రీరాణీ సర్కారు వారి కుమార్తెయు శ్రీరాజా సోమేశ్వర రావుబహదర్ వారి సతీమణియు శ్రీకుమార రాజావారి జనకమాతయూ కళాభిమానులైన కళాపోషణయందు వాసి గాంచిన స్వర్గీయ శ్రీ లీవరలక్ష్మమ్మ గారి నామము స్మారకచిహ్నముగ సమాజమునకిడిన వరముతోడి సమాజము అభివృద్ధియగునని ఎంచి శ్రీవరలక్ష్మి మెమోరియల్ థియేటర్ అను పేరుతో కోటలో శ్రీమాతా జీవనకృష్ణ ఎనసే రాధాకృష్ణ నాటకము జరిపాము- ప్రదర్శనము బాగుగాయుండని అందరు సంతసించారు-ఆపైని కాలేజీ గర్ల్ నాటకముకూడ రిహర్సల్ చేసి వేయించాము- అంతలో ఏకారణముల వల్లనయితే నేమి సమాజము వృద్ధిచెందక నిలిచిపోయిందని చెప్పాలని నొస్తున్నందుకు ఎవరికి కష్టము గాగాన్పించకపోయినా విద్యాపోషణయుండేమి దానధర్మములయుండేమి ఇట్టిసంస్థానము లేదని ప్రఖ్యాతికొందిన గద్వాల్ సంస్థానంలో కళాభివృద్ధికై నాటకసర్వస్వముధారపోసి సేవచేసిన నేను- కిలింసంస్థను బలటువుంచుడు, స్థాపించిన ఈ చిన్న నాటకసంస్థలయినా సక్రమమార్గమునకుద తెగ్గించిరాగాదన్న నామాటకు నాకు చాలాబాధ లిగినది- ప్రభువులకు శ్రీయంతు తెల్లరకు ముఖ్యముగ మనవిజేయుచున్నాను-

ఒకరియందుభారము లేకుండ వాటాల పద్ధతిని లిమిటెడ్ కంపెనీక్రింద రిజిస్టర్ చేయించి పనిచేయ తలయునని మా సంకల్పము-

నిజాంరాష్ట్రములో ఇట్టికళలకుసంబంధించిన సంస్థలు ఆసలేలేవు-

కావున కళాభిమానులెల్లరు తమప్రోత్సాహ మిప్పించగలందులకు కోరుచున్నాము-

కృత్తివెంటి నాగేశ్వరరావు-
డైరెక్టర్.

జనగామ

డాక్టరుమార్పు

[ఓ.వి.] ౨౯-౭-౪౨

ఇక్కడ సర్కారి వైద్యశాలయం డాక్టరు మహమ్మదుఆలీ గారు మూడుసంవత్సరముల క్రితం వచ్చిరి-వారిమార్పు యాద్గిరుఆయినది-స్థానికయువజనసంఘమువారు డాక్టరుగారికి యువజనగ్రంథాలయములో అల్పాహారవిందునొసగిరి- మరియు డాక్టరు గారికి వెండి లేసీటె కప్పుసాసరు పైసంఘమువారొసగిరి-మరియు శ్రీ నోముల లక్ష్మినారాయణ గారు బంగారు ముద్దుటుంగరము శ్రీ రాజీరాజయ్య గారు బంగారుముద్దుటుంగరము రత్నం చెక్కబడినది జడిగం రాజలింగయ్య గారు బంగారుఉంగరమునొసగిరి వీటికిబదులుగా శ్రీ డాక్టరు రాంలింగం గారు రాతోదురవినుమన్నారు.

గ్రంథాలయపు ఎన్నికలు

నేడు యువజనగ్రంథాలయమునఎన్నికల స్థానిక ప్రముఖుల సాధారణసమావేశములో బర్గి క్రింద వహించినవారు ఎన్నుకోబడిరి-ఈ గ్రంథాలయం ౧౨ సంవత్సరములనుండి నిద్రావస్థలో నుండగా స్థానికయువకులు చిత భావ సం కె(?) శ ౯౦ కోజన పునరుద్ధారణచేసి నడుపుచుచ్చిరి-

అధ్యక్షుడు- శ్రీయుత నోముల లక్ష్మినారాయణ గారు ఉపాధ్యక్షుడు- శ్రీ బచ్చు కోశయ్య గారు కార్యదర్శి-శ్రీ రాగిపల్లి బాలయ్య గారు సహాయకార్యదర్శి-శ్రీ కె. హెచ్- నరసింహారెడ్డి గారు కోశాధికారి- శ్రీ జడిగం రాజలింగయ్య గారు-

ఈసమయములో శ్రీ కోటిలింగము మ్యూజిక్ డాక్టర్ గారు సికింద్రాబాద గారువచ్చియుండిరి గ్రంథాలయమునకుగ ఏదయినను వుండవలెను కావున ఆట్టికొరతతీర్చువాగ్దానము చేసినారు-

---

సిపాయాంన క్రిష్టన్ ఒహా మూవ అనుగామ ఆతలగస్టునాడు ఉంయాతిమ్యా ౨౦-౮-౪౨ సుతకుటులలో ౩౦, రూ॥ చందాలిమ్యబడెను-

... ...

రాజాబహద్దర్ వెంకట రామారెడ్డిగారి జన్మదినము

(విలేఖరి) నల్లగొండ, ౧౫ మెహర్.

నేడు ౯-౧౧-౫౧ గురువారము సాయంత్రము శ్రీయుత పులిజాల వెంకటరంగారావు గారి అధ్యక్షతన వైదికాంధ్ర బాలికా పాఠశాల నల్లగొండయందు శ్రీయుత రాజా బహద్దర వెంకట రామారెడ్డిగారి ౬౩వ జన్మదినోత్సవము బాలికల దైవప్రార్థనతో సభ ఆరంభమయిన పిమ్మట పాఠశాలా కార్యదర్శులగు శ్రీ పం. భద్రదేవగారు సిద్ధాంతి అధ్యక్షస్థానము నలంకరించుటకు గాను శ్రీమాన్ పులిజాల వెంకటరంగారావు గారి పేరు సూచించి రాజాబహద్దర్ గారి మహోపకారముల మనోనియాడిరి. అనంతరము శ్రీ రంగారావు గారు క్రింద వివరింపబడిన తీర్మానము చదివి వినిపించి

"వైదికాంధ్ర బాలికా పాఠశాల పక్షమున మీ ౬౩వ జన్మదినోత్సవ పర్వదినమున, మీయొక్కయు, మీ కుటుంబముయొక్కయు ఆయురారోగ్యైశ్వర్యములకై హృదయపూర్వకముగా భగవంతుని ప్రార్థించుచున్నాము,"

వరదవల్ల ఇండ్లు కూలుట

[స్వ-వి] కొలనుపాక మెహరు ౨౧

కొలనుపాకయందు ౨౦-౧౧-౫౧ రాత్రి చాలాగొప్ప వర్షము కురిసెను. గ్రామమునకు మూడు వైపులనున్న వాగులు ప్రవహించుటవల్ల చాటక్క మురాగ రెండు తీప్రజలు అచ్చట నుండిపోయినారు. గ్రామప్రజలు నిండునిద్రలోనుండగ నదీ ప్రవాహాశబ్దమువిని రాత్రి రెండు గంటలనుండి తెల్లవారు ౯ గంటలవరకు ఇండ్లో పదుండ చుండగ జనులు వరదల ప్రవాహములను చూడవచ్చిరి నదీప్రవాహము అధికమై గ్రామప్రజలు వాడలోకి రాగా ఇరువది ఇండ్లవారు తమపిల్లలను తీసికొని ఇండ్లను వదలి రాత్రి పన్నెండుగంటలకు వాడ వెలుపలికి వచ్చిచేరిరి. ఉదయమునకు వరద తగ్గినది. ఏడు ఇండ్లు కూలినవి. గ్రామములో ఒక్క కుమ్మరి గోడ లంకూలిపోయినవి.

పోలీసులచే ఆక్రమింపబడిన బాలికా పాఠశాల భవనమును తిరిగి ఇచ్చివేయుచున్నట్లు తెలియుచున్నది. ఆంధ్రమహాసభ పూర్వాధ్యక్షులగు శ్రీ రావి నారాయణరెడ్డిగారు శ్రీ హోమ్ సెక్రెటరీగారిని ప్రత్యేకముగ కలిసి భవనమును తిరిగి ఇచ్చివేయవలసినదని జాగీరుదారునకు ఆజ్ఞ గావించినారని తెలిపినారు.

పాఖాల తాలూకా రైతులకు వర్షకాల నష్టాలు

[ఓ-వి.] ౨౧ మెహరు ౧౩౫౧ఫ-

గుండ్లపహాడ్ - మేడెపల్లి - రామాపురము - వారక్కపేట - ఇటికాలపల్లి - నాగరాజుపల్లి - చిద్దెంగం - మాందాపురము - మురిపెల్లి గ్రామాలన్నీ వాగు అధ్వాన్నముగానున్నది. త్రోవలు వర్షాకాలములో ఏకగ్రామమునుండి రెండవ గ్రామమునకు పోవడమే కష్టము. ప్రభుత్వమువారు దయతలచి ఆ దారులను బాగుచేయుటకు ఏర్పాట్లు చేయింపవలయును. వాగువర్షాకాలములో ప్రతి జానమ్మనుది. రైతులకు దాటుటకు వీలుకాక నాశనమైన నష్టాలు జరుగుచున్నవి. గుండ్లపహాడు శివారు మీసగమునుంచి వాగున్నది. గుండ్లపహాడు చెరువు చాలవరకు మాగాని పొలాల వాగులో కలిసి పోతున్నది. వర్షాకాలము సద్యముగరించి వెళ్లుటకు వీలుకాదు. ప్రతిసంవత్సరము వరదలకు పశువులు యీ వాగులో మునిగి చనిపోవుచున్నవి. ఈ సంవత్సరము గుండ్లపహాడు శివారులో గుండపహాడు పుర్రెతుల శెకొండ వెంకటరంగయ్య గోపయ్య మరణించినారు.

శ్రావణివేద సప్తాహము

నల్లగొండ ౨౦ మెహర్ ౧౩౫౧

ఈసంవత్సరము స్థానిక ఆర్యసమాజముయొక్క కార్యకర్తలు శ్రావణివేద సప్తాహము జేయుటకై నిశ్చయించి శ్రావణపౌర్ణమి బుధవారము ఉదయము ౯ గంటలకు శ్రీయుత - జి. పాండురంగారావు గారి అధ్యక్షతన శ్రీమాన్ పండిత భద్రదేవ సిద్ధాంతి గారు ఒక బృహద్యజ్ఞము చేయించిరి. అందులో గురుకన్యలకు దాదాపు ౨౦ మందివారి జనవిద్యార్థులకు యజ్ఞోపవీతములివ్వబడినవి. ఇతర జనులు దాదాపు ౫౦ మంది యజ్ఞోపవీతము మార్చుకొనిరి. పిమ్మట వైదికాంధ్ర బాలికా పాఠశాల విద్యార్థినులు శ్రావణిపై ఉపన్యసించిరి. సభలో పాల్గొనిన సజ్జనులకు చందనగంధము తిలకము మరియు కంకణము రక్షలనుయిచ్చిరి.

శ్రీయుత యం. బాబూరావు సేటు గారు బట్టల వ్యాపారి నల్లగొండజిల్లా ఆంధ్రజనసభ అధ్యక్షులునగు శ్రీయుతయం. నారాయణరెడ్డి వకీలు దేశముఖు గారు హరిజనపిల్లలకు పైమస్తులవిచ్చిరి. ఇందుకుగాను శ్రీ భద్రదేవగారు శ్రీ అధ్యక్షులవారికిని మరియు సప్తరాత్రలకు ధన్యవాదము ల నర్పించిరి.

పిమ్మట దాదాపు ౨౦౦ మంది ఆర్య హిందువులు ౫౦ మంది హరిజనులతో సహపంక్తి భోజనము చేసిరి. తాంబూలములనిచ్చిన పిమ్మట సభముగిసినది

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

ఖమ్మంతాలూకా సంఘసమావేశము

ఖమ్మంమెట్టు, ౨౧-౧-౫౧

౨౧-౧-౫౧ తేదీన ఉదయం ౧౧గంటలకు తాలూకా సంఘకార్యనిర్వాహక వర్గసమావేశము జరిగి యీ క్రిందితీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

౧. శ్రీ ఎ. కె. మహాదేవదేశాయిగారి ఆకాలమరణమునకు యీసభవారు గాఢమైనవిషాదమును చెందుచు వారికుటుంబమునకు సానుభూతి తెల్పుచున్నారు.

౨. షాకత్ జంగ్ బహద్దుర్ గారి ఖమ్మంజాగీరునందు ఇప్పటికిని పెంవాతర ఫాపన్ను వసూలు చేయబడుచున్నది. ఈపన్ను శ్రీమన్నవాబ్ ప్రభువుగారిచే అన్యాయమైన పన్ను అని ఫర్మానుద్వారాలోగడ ప్రకటించినారు. అంతరేగాక యీపన్ను అన్యాయమైనదని రిజిస్ట్రారు మరియు హైకోర్టువారు నిర్ణయించబడినది. యీపన్ను వసూలుచేయబడునపుడు క్రమవిరుద్ధమైన కార్యములుకూడా జాగీరు ప్రజల పై అధికారులచే జరుపబడుచున్నవి. ఇదికేవలమును క్రమమునియుము జాగీరుసాహేబు జాగీరుదారుగారికి మరియుమాల్ అధికారులందరికీ దాని జాబితాలుపంపుకొనిరి. కానిఇంతవరకు మల్ అధికారులు కూడా మౌనమువహించుచున్నట్లు తెలియుచున్నది. కనుకఇప్పటికైననుప్రభుత్వమువారు జోక్యముకలిగించుకొని యెడల ఫర్మానువిరుద్ధముగా జాగీరుఅధికారుల ఆక్రమములకు ప్రజలు గురికావలసివచ్చును. కనుకతక్షణమే ప్రభుత్వమువారు జోక్యముకలగజేసుకొనవలయునని ఈ కమిటీవారు మనవిచేయుచున్నారు.

౩. ఖమ్మంయర్రిగుంటలోఉన్న హరిజనుల కులమునివాసస్థలముపైనున్న హక్కుగుర్తించకుండా వారినిఅక్కడినుండి మరలలేవకొట్టుటకు ప్రయత్నముచేయుచున్న అధికారుల చర్యలు న్యాయవిరహితమైనవనియు యీకమిటీవారు మనవి చేయుచున్నారు.

౪. యీసంవత్సరము పాలేరు ప్రాజెక్టు కాలువనీరురానందున నారుకురీకు యీవ్వబడలేదు. ప్రస్తుతముఖరీఫ్ఎతయగము గతించిన పిదప మనుకార్తె ఆంత్యమున ౧౭-౧౮ గుల నీరు వచ్చినదని అపాషి వారు సేద్యమునకు నీరు వదలినారు. యిప్పుడైనను పెద్దఆయకట్టుకల ప్రాజెక్టుకు ప్రప్రథమమువారు నీరుయివ్వక ఆకాలమున నీరువదలి సేద్యము చేయుమని నిర్బంధించుట అన్యాయమేకాక మరియుఅసహజమున్ను కూడా! కావున ప్రభుత్వమువారు యిటువంటిపరిస్థితులలో రైతు అనునిర్బంధించినష్టకష్టముల పాలుచేయక యీ సంవత్సరముతరీసేద్యము రైతులయిష్టానిరాదరదల కలయునని యీకమిటీవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

౫. ఖమ్మంపట్టణములో యిండ్లను గోషాపట్టి కఫుర్ పట్టికొండా ఆనేకగృహములమీద మాల్గుజారిఖానా అనుసరించి ఆస్థలముగ్రామకంటములోచేరలేదని గ్రామాధికారులు ఎకరము ఒక్కటికివసూలు పాయిలచొప్పున ఖాస్ ఖారాఆనిభూమిపన్నుకూడా వసూలు చేయుచున్నారు. లోకలుఫండుపన్నులు వసూలుచేయబడుగృహములమీద యీఖాస్ ఖారా వసూలుచేయుటఅన్యాయము. కనుకవందయిండ్లభూమిని తక్షణమే గ్రామకంటములో చేర్చిన యీపన్ను భారముతప్పిపోగలదని యీకమిటీవారు అభిప్రాయపడుచున్నారు

౬. ప్రజలుపస్తు చేసే నూడిపరుగల కనీసధరలునిర్ణయించబడాలి. లేనిచో కటిపరిస్థితులలోనికిరైతులు తమపరుకులుఅమ్ముకొనలేనిచో చాలానష్టపడవలసివచ్చును అమ్మగల ఎక్కువచ్చుచున్నది. అందుచేతనూడిపరుగల కనీసధరనిర్ణయింపవలయును. ప్రభుత్వమువారు కస్తకులచే కంట్రోలురేటులకు అమ్మబడునట్లు చూడాలి. అట్లుగానిచో ప్రభుత్వమువారు స్వాధీనపర్చుకొనిరో అపరేటివు సొసైటీ ద్వారా అమ్మించాలి. జీవితావసరాలకుసంబంధించిన యితరవస్తువుల పైకంట్రోల్ ఏర్పరచి కఠినముగా అమలుపర్చాలని యీకమిటీవారు కోరుచున్నారు.

౭. జపానుప్రభుత్వము నిరంకుశమైనది. దీనిదురాక్రమణయొక్క ఉద్దేశము ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యమునుహరించి బానిసలనుచేసి ప్రపంచాధిపత్యమునుసంపాదించుటయే. యీఉద్దేశ్యములతో యింతవరకుఅనేకదేశములనాక్రమించి అనేకవిధములప్రజలనుపీడించుచు తన దుష్టస్వభావమును ప్రదర్శించుచున్నది. ప్రస్తుతమున దేశసరిహద్దులను దాటిఆ ద్వీపాలోనికి చొరబడనున్నందున దానిని ప్రతిఘటించుటకై జపాను వ్యతిరేక ప్రజాప్రతిఘటనయేర్పరచుటకు తాలూకా వివిధప్రాంతములలో సభలను ఏర్పాటుచేయుటకై తీర్మానించనైనది.

ఇట్లు,
చిర్రావూరి లక్ష్మీనర్సయ్య
తాలూకా సంఘకార్యదర్శి.

సదాశివపేట

[స్వ-వి]

౨౫-౧-౫౧నాడు ఒక ముస్లిం ఆసాధు బజారులోపడి చనిపోయెను. అందుకు స్థానికాధికారులు ఏమిఇచ్చి మృతకర్మ పక్కా గా జరిపియుంచిరి. ౨౬-౧-౫౧ ఒక హిందువు అనాధ స్త్రీ చనిపోయెను. కొందరి దాతృత్వముతో చందాప్రోగుచేసి మృతకర్మను ముగించిరి.

ఉపాకర్మ మహోత్సవము

ఆర్యప్రతినిధిసభవారి ఆజ్ఞానుసారము ఆర్యసమాజము సదాశివపేటలో ఉపాకర్మమహోత్సవము కొంతవరకు ఘనముగా జరుపబడినది. ఉదయము హవనము, భజనలుతదుపరి పం. నరేంద్ర గారియొక్క సందేశమును చదివి సభ్యులకు వినిపించినారు. సాయంకాలము సమాజమందిరములో బలిదానదినమును అత్యంతవైభవముగా జరుపబడినది. ఈసందర్భమున శ్రీమాన్ వెంకటేశముగారి భజనయు శ్రీమాన్ పం॥ రామరాజు ఆర్యోపదేశక్ గారి ఆంధ్రభాషలో ఉపన్యాసమును అయినవి.

ప్రాథమిక పాఠశాలకొఱకై దరఖాస్తు

(ఓ.వి.) అర్రూరు ౨౩-౧౧-౫౧ఫ

ఈగ్రామము భువనగిరిలోనిది. ఒక్కటపాకలదు. గ్రామ శుగర్ వర్షములు కురిసెను. చెర్వు కుంటలు సంపూర్తిగా నిండెను. చేనులు సిద్ధముగాయున్నవి. వరిచేలకుపురుగుతగిలినది,

జనసంఖ్య ౨౫౦౦ కొట్టి ప్రాథమిక పాఠశాల యుండవలసి యుండెను. దీనికై విద్యాశాఖకు మహజర్ పంపితిమి.

బహిరాన్‌పల్లి కాలమానపరిస్థితులు

ఈగ్రామము నల్లగొండజిల్లా జనగామతాలూకాలో చేరినది. ఈసంవత్సరమున్నుగ కిరకార్తెలో అఖండవర్షములుకురిసి చెరువుకుంటలకు నీరువచ్చి తెక్కువనుంచిన చెరువుకుంటలు తెగిపోయినవి. మృగశిరకార్తెలో వర్షములుకురియగనే రైతులు ... వారుఅక్కడికిచ్చిమార్గ వృద్ధిగించబడును భూమిలోపోసిరి. కాని రైతుల దురదృష్టమువలనఎక్కువగ వర్షముచే పునాసపైరులన్నియు కొరివనవి. చెరువుకుంటలు తెగినందున వరిసేద్యము చేసేటటుల లేదు. మాగ్రామమునకేకాక మాచుట్టుపట్ల గ్రామములలోకూడ యీపరిస్థితియేకలదు. కొన్నికారణాలచే తీవ్రవకరమగు ... వచ్చినది. మాగ్రామమునుండి తీవ్రనకరముదాదాపు ... కం. నేనుప్రతిగ్రామములో పైరులను పరిశీలించితిని ఏగ్రామములోకూడ పైరులు మంచిస్థితిలోలేవు. కొన్నికొన్ని గ్రామములందు రోగములచేపశువులు మరణించుచున్నట్టు తెలుసుకొన్నాను.

ఇట్లు
రామిని వీరయ్య
బహిరాన్‌పల్లి

నిజాంరాష్ట్రానికి ట్రంకు టెలిఫోను

హైదరాబాదు టెలిఫోనువ్యవస్థకు అఖిలభారతీయ ట్రంకుటెలిఫోను సౌకర్యము కలిపినారు, హైదరాబాదు, సికింద్రాబాదులతో టెలిఫోను సంబంధము పెట్టుకొనినవారు తమయింట్లనుండే టెలిఫోనుతో దేశమునందలి కొట్లకు మాట్లాడుకొనవచ్చును. అని ప్రభుత్వప్రకటన వెలువడినది.

ఒకింగ్ హామ్మిస్లను మసీదు

"మద్రాసుపెరంబూరులోజరుగు జరు ౨౫ తారీకులలో పైమిస్లనవారు సమ్మెచేసిరి. వారినిఖూర్చివారమందుగ నోటీసు ఇవ్వలేదు ప్రభుత్వమువారి శాసనప్రకారం ౧౪ రోజుల ముందుగా నోటీసు యివ్వవలసియున్నది. అట్లుచేయనందున సమ్మెవారలచర్య అక్రమమగుట చేనారు శిక్షార్హులై యున్నారు" అని మద్రాసుప్రభుత్వమువారుప్రకటించిరి. అ. ప్రె.

దేవదాస్ గాంధిగారి విడుదల

క్రొత్తఢిల్లీ, ఆగష్టు ౨౯

'హిందూస్థాన్ టైమ్స్' అను పత్రికయొక్క మేనేజింగ్ ఎడిటరు అగు దేవదాసు గాంధిగారిని, ప్రింటరున్ను పబ్లిషరున్ను అగుదేవీప్రసాదశర్మ గారిని 'హిందూస్థాన్' అనుహిందీపత్రికయొక్క ఎడిటరు అగు ముకుట్ బెహారీలాల్ గారిని అనపవు ఢిల్లీ మేజిస్ట్రేటు అగు ఏ. ఈశర్ గారు విడుదలచేసినారు. నిందితులకు శిక్ష విధించుటకు తగినంతఆధారము చూపబడలేదని న్యాయాధికారి గారు చెప్పినారు.

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర శ్రావణ బ॥౮ గురువారము

యుద్ధ వర్ధంతి

వెుున్నటి ౧వ సెప్టెంబరుతో ప్రపంచయుద్ధముయొక్క నాల్గవసంవత్సరము ప్రారంభమయ్యెను. చూస్తూచూస్తూ అనంతకాలములో మూడేండ్లు మూడుగడియలవలె ఎగిరిపోయెను. ఈమూడేండ్లలో ప్రపంచములో కనివినని మార్పులు జరిగెను. జర్మనీకి ఇంతబలముందని యెవరైనా అనుకొనిరా?, గత యుద్ధానంతరము దాన్ని తలయెత్తకుండా అణచివేసిరని అనుకొంటిమి. కాని అదియిప్పుడు ప్రపంచస్వాతంత్ర్యానికి మహాభయంకర సంహారకర్తగా ప్రళయతాండవము చేయుచున్నది. జపాను ఉద్ధృతమును రెండేండ్లు బాగాచూచినాము.

గతడిసెంబరు ౭వ తేదినాడు అకస్మాత్తుగా జపాను యుద్ధములోదిగెను. ఆదిగుటలో అమెరికానుగూడా రంగములో [illegible] జపానుచాలా చిన్న దేశము. అందలి జనులుపొట్టివారు. దానికిసామ్రాజ్యము లేదు. అంగబలములేదు. ఆయుధబలము లేదు. వస్తుసామగ్రుల సౌకర్యాలులేవు. అదేమిచెయ్యగలదు అనిఅందరూఅనుకొన్నారు పైగాజపానుకు సింగపూరు ఉన్నదికదా! అది ప్రపంచములోని అద్వితీయదుర్భేద్యదుర్గమని ప్రతీతి. మరియు ౭౦౦౦ ఫిలిప్పైన్‌ద్వీపాలు అమెరికావారివిడున్నవి. ఇవన్నీదాటి యెట్లువస్తాడో చూస్తాము కదా అని అనుకొనియుంటిమి. అదేమి చిత్రమో దుష్టుల కెంతటిబలమో యేమో జపానువాడు చూస్తూఉండగానే మొదటి ౪ గంటలలోనే తాయి దేశాన్ని తనదిక్కు మార్చుకొనెను. ఇండోచీనాను మొదలేవశపరచుకొనెను మలయాలోదిగనేదిగెను. ఫిలిప్పైన్‌దీవులను కబళించెను. హవాయి వైట్‌దీవులను ఆక్రమించుకొనెను. మలయానుజయించెను. సింగపూరును వారందినాలలో ధ్వంసముచేసిగెలిచెను. బర్మానుసాంతముగా వశపరచుకొనెను. ఇండియాపై బాంబులువేసి బెదరించెను. ఇప్పుడుచీనాలో తనబలమునుచూపు చున్నాడు. ఆకారణంచేత ఇండియాకు కాస్త ఊపిరి విడిచెటవకాశందొరికింది. మరియుఆస్ట్రేలియాను వశపరచుకొనుటకై జావా బోర్నియో మున్నగు తూర్పిండియా దీవులను, న్యూజిలెండును ఆక్రమించుకొనెను.

అటుపశ్చిమంలో ఒకటివెనుక ఒకటి జర్మనువశమయ్యెను. ఫ్రాన్సు, హాలెండు, బెల్జియం, డెన్మార్కు, నార్వే, పోలెండు, యుగోస్లావియా, జెకోస్లావాకియా, గ్రీసు, ఆల్బేనియా, క్రీట్,ఇవన్నీఓడిపోయెను. పైగాజర్మనీ, ఇటలీమిత్రులకు క్రొత్తమిత్రులులభించిరి. ఫిన్లెండు, హంగరీ, బల్గేరియా, రుమేనియాదేశాలు వారిపక్షంగా యుద్ధము చేయుచున్నవి. ఫ్రాన్సు ఓడిపోయినా లావల్‌ద్రోహముగాన రహస్యంగా జర్మన్‌తట్టువాలకంచూపించుచూఉన్నది. స్పెయిన్‌తటస్థంగాఉన్నా వాలంటీర్లనుజర్మనుసేనలో చేరకుండా అరికట్టినట్లు కానరాదు. ఇప్పుడు రష్యాలో యుక్రేనుపోయెను. కాకేససుమండలములో ముఖ్యభాగాలు కొన్నిపోయెను. ఈ మండలము పూర్తిగా పోయెనా రష్యాకు నూటికి౭౫పాళ్ళ నూనెబలము నాశనమైనట్లే. జర్మనులదౌర్జన్యాలఫలితంగా మెక్సికో, బ్రెజిల్ దేశాలు కూడా అమెరికావారిపక్షంగా యుద్ధములోనికి దిగెను. ఇప్పుడు ప్రపంచమంతా యుద్ధం ఆవరించుకొనియున్నది. ఇది నిజంగా ప్రపంచమహాసంగ్రామము.ప్రపంచసృష్టి మొదలుకొని నేటివరకు ఇట్టి సంగ్రామమువెన్నడును జరిగియుండలేదు.పురాణాలలోసృష్టించి వర్ణించిన రామాయణభారతయుద్ధాలు ఈ మహాసంగ్రామముందట ఎందుకూ పనికిరాని అల్లరిదొమ్మివలె కనబడుచున్నవి. నిజముగా ఇప్పుడు కాలరుద్రుడు ప్రళయతాండవ మాడుచున్నాడా అన్నట్లున్నది. ఈయుద్ధము కేవలం సైన్యాల యుద్ధము కాదు. ఇది ప్రజలయుద్ధం. అనగా దేశాలలో ఉండే ప్రజలుకూడా బాంబులకు మంటలకు ఫిరంగులకు ఆహుతి యగుచున్నారు. వందలకొలది నగరాలు గారడివాని మాయవలె మాయమైపోయెను. లక్షలకొలది స్త్రీశిశువులుచచ్చిరి. దినము ఒక యింగ్లీషువారికే ౨౦కోట్లరూపాయాల వ్యయం అగుచున్నది. ఒక అమెరికావారికిమాత్రమే ప్రతిదినం ౩౦కోట్ల రూపాయాల వ్యయంఅగుచున్నది. ఇక జపానుజర్మనులకెంత అగుచున్నదో యేమో. ప్రతిదినం కోట్లక్రయంచేయుఓడలు మునుగబడుచున్నవి.విమానాలుటాంకులు ఒకదిక్కుసిద్ధమై ఇంకొకదిక్కు భగ్నమగుచున్నవి. ఇదిట్లుండగా రష్యావారు ఒక క్రొత్తయుద్ధపద్ధతి కనిపెట్టిరి. సర్వనాశనమైనాసరే శత్రువునకుమాత్రంఏమిన్నీ లాభంలేకుండా ఆక్రమిత దేశమును మాడ్చివేస్తాం అను పట్టుదలతో వారు ప్రపంచమందెందును అంతగొప్పదనకట్ట విఖ్యాతిలేదని ప్రఖ్యాతిగాంచిన డినెప్రు కట్టును ఒకగంటలో త్రెంచివేసి విద్యుత్తును భస్మము చేసివేసిరి. యుక్రేన్ మండలమునంతా మాడ్చి మసిచేసివేసిరి. నగరాలనంతా ఒకయిల్లు మిగులకుండాతగులబెట్టి వెనుకకుపోయిరి. ఇది ప్రపంచానికి తీరనినష్టము. రష్యావారు భక్తిశ్రద్ధలతో ఈ౨౫ఏండ్లనుండి నిర్మించిన సుందర ప్రాంతాలన్నియు అగ్నిదేవునికాహుతిఅయితే మరలవారుగెలిచినవాటిని పునర్నిర్మాణంచేసుకొనదలచిన మరి ౩౦ ఏండ్లైనాపట్టును. అక్కడికినీవారికి పోయినసష్టముభర్తీకానేరదు!

ముఖ్యమైన దేశాలన్నీ యుద్ధరంగంలోనికి దిగినవి. వీరికి తగవు చెప్పేవారెవరున్నూ లేరు. గెలిచినవారే తగవుచెప్పేవారు కాగలరు. మరి యీగెలుపు ఎన్నడో. జర్మనీ జపానువారు గెలిస్తే ప్రపంచమంతా అంధకారమగును. ఇంగ్లీషువారు అమెరికావారుగెలిస్తే అట్లాంటిక్‌ఛార్టరుప్రకారం అమలుజరుగును.

యుద్ధముయొక్క యీనాల్గవ సంవత్సరారంభము మరీఘోరముగా కానవచ్చుచున్నది. యుద్ధ మీయేడు కూడా ముగియదనియు ఇదిచాలాకాలముగా దీర్ఘముగా జరుగుననియు అమెరికా సైన్యాంగవేత్తలు అప్పుడేజోస్యము చెప్పుచున్నారు. సైన్యాంగవేత్తలే ఈ జోస్యం చెప్పవలసిన పనిలేదు. మనకున్నూ అర్థమగుచున్నది. ఇన్ని దేశాలను కబళించిన జర్మనీ జపానుల నుండి వాటిని కక్కించేవరకు కొంత కాలముపట్టును. కావున ప్రపంచమింకను మహాఘోరములను సహించుటకు సిద్ధపడియుండవలెను.

• విజ్ఞాన వర్ధని. •

● హారికులెశ్

గ్రీకుపురాణాలలో హారికులెస్ [Herecules]అను ప్రసిద్ధవీరునికథలున్నికథలపైకి రమ్యమైనవి. అతడుమహాబలాఢ్యుడని ప్రధానంగాఅతని వీరగాథలను వ్రాసినారు. తుదకతడు జిబ్రాల్టర్ జలసంధివద్ద ప్రపంచాన్ని మోసే అట్లస్[అతలస్-ఆదిశేషుని]యొక్క భారాన్ని కొంతకాలముతగ్గించుటకై ప్రపంచగోళాన్ని తన భుజాలపైమోసెననికూడా వ్రాసినారు. మనహిందువులు పురాణాలలో నమ్మజాలనట్టివిచిత్రకథలు వ్రాయుటలో ఎంతటివారమో వారిమానసపుత్రులైన గ్రీకులు కూడా అంతటివారే. హారికులెశ్ కథలలోని యాథార్థ్యాన్ని కప్పిపుచ్చి అతన్ని ఒకకల్పితపురుషునిగాచేసివేసిరి. నిజంగాహారికులెశ్ అనువాడుండెను. అతడు[ఆర్య]హిందువు అతడు"హారికులేశ" నాముడు. అనగాబలరాముడు మనపురాణాలలోబలరాముడు బలానికిప్రసిద్ధియమునవద్దతనాగటితో ఇంద్రప్రస్థనగరమును పెకలించెనని వ్రాసిరి. గ్రీకులుదానినే జిబ్రాల్టరువద్దప్రపంచాన్ని మోసిరనిరి. బలరాముడు ఆదిశేషునిఅవతారమని మనవారనిరి. గ్రీసులుప్రపంచాన్ని మోసే అట్లస్ అనువానికి ప్రతిజోడు హారికులెశ్ అనికల్పించిరి. అతనుచిన్నప్పుడు చాలాకష్టాలనుభరించెనన్నారు. ఇక్కడ బలరామునికిన్ని అదేగతిపట్టింది. గ్రీకులహారికులెశ్ అనువాడుమన బలరాముడేఅని కర్నల్‌టాడు మహాశయులు మొట్టమొదటినూరుచాటినారు. ప్రొఫెసర్ హీరెన్ గారిట్లు వ్రాసినారు. "బాకస్[Baohus]మరియు హారికులెశ్ అనువారిద్దరున్నూ హిందూదేవతలనుటలో ఎమిన్నీసందేహంలేదు. వీరనిపూజించే విధానమున్నూపూర్వమువీరికై ఏర్పడిన దేవాలయములుండే ప్రాంతాలున్నూ ఈయంశాన్నే నిర్ణయించుచున్నవి" డయోడోరస్ అనుప్రాచీనగ్రీకు పండితుడిట్లనెను "హారికులెశ్ హిందువులలో జన్మించియుండెను."హారికులెశ్ బలరాముడైతే బాకస్ శ్రీకృష్ణుడై యుండును. బాకస్ శృంగారదేవత శ్రీకృష్ణుడు శృంగారనాయకుడు

● పురాణాలు

హిందువులతర్వాత గ్రీకులుపురాణాలువ్రాయుటలో ప్రసిద్ధికెక్కినారు. హిందువులలో రామాయణ మహాభారతములు ముఖ్యమైనపురాణాలు, గ్రీకులలో హోమరువ్రాసిన ఇలియడ్ పురాణమున్నూ వర్జిల్ వ్రాసిన ఈనియడ్ పురాణమున్నూ ప్రసిద్ధమైనవి. ఈనాల్గింటిలో ఎన్నిపంక్తులున్నవో పరిశోధకులిట్లు తెలుపుచున్నారు

మహాభారతములో	౨,౨౦,౦౦౦	పంక్తులు
రామాయణములో	౪౮,౦౦౦	,,
ఇలియడ్‌లో	[illegible]	,,
ఈనియడ్‌లో	[illegible]	,,

అనగా రెండు గ్రీకుపురాణాలున్నూకలిసి ఎంతగ్రంథమైయున్నదో అంతరెండంతలు రామాయణమున్నూ ఆరెండు గ్రీకుపురాణాలకంటె ఎనిమిదంతలకన్న ఎక్కువగా మహాభారతమున్నూ ఉన్నదని విశదము.

సికింద్రాబాదులో అరెస్టులు

౩౦ఆగస్టునాడు సికింద్రాబాదు పోలీసువారు సీ. ఎల్లయ్య, యల్. నరసయ్య అనువారిని అరెస్టుచేసిరి. వారు తెనుగులోఅచ్చుకొట్టిన కరపత్రాలు దుకాణాలలో పంచిపెట్టినారట. అందుప్రభుత్వమునుగురించి ఆక్షేపణీయమగువిషయాలు వ్రాసినారు. కొందరు తెలియనివారు కాంగ్రెసువారు కుంఆరెస్టుపై అసమ్మతితెలుపుటకై దుకాణములు మూయవలెనని కరపత్రాలలో వ్రాసినారనియు అందుపైయుద్ధసు అట్టికాగితాలు దుకాణాలపై అంటించుచుండగా పోలీసులు పట్టుకొన్నారనియు పోలీసువారు అనినారు. వీరిని న్యాయాధికారియెదుటపెట్టిరి. వీరిని రిమాండులో ఉంచుటకై అజ్ఞయైనది. (ఏ పి,)

... ...

హైద్రాబాదు నగరములో ౧ ఆగష్టునుండి మూడునెలలదాక ఎవరున్నూ తుపాకులు, పిస్తులు, కత్తులు, బల్లెములు,అమ్ములు, బాకులు, ఇంకయేదైనాఆయుధాలు ధరించకూడదనియు అరబ్బులకు,సిక్కులకుమాత్రము ఈ ఆజ్ఞ వర్తించదని ప్రభుత్వమువారు శాసించినారు

... ...

హైద్రాబాదు రాష్ట్రములోని మున్సిఫులందరికిన్నీ దీవానీకేసులలో ౨౦౦౦రూ॥ వరకు విచారించుటకు అధికారమియ్యబడినది.

... ...

హైద్రాబాదునగరములో శంకర్ అనేవర్తకుడు అగ్గిపెట్టెలు౬పైసలకుమాయగా ఏడుపైసలకు అమ్మినందుకు అతనిపై అభియోగము తేబడినది.

... ...

సర్ యం- వెంకటసుబ్బారావు బరారురెసిడెంటుగారు సెప్టెంబరునుండి తమ ఉద్యోగమును చాలించుకొని వెళ్లిపోవుచున్నారని తెలియవచ్చుచున్నది.

... ...

హెచ్‌డిఆర్ - హెచ్- కెంటు ద్యూకుగారుమరణించినందున వారిశోకార్థము "కోర్టులన్నూ ౧౫ నాలుగు వారాలవరకు మూసియుండవలెనని మ-ఘ-వ-నిజాం ప్రభుగారుఫర్మానుద్వారా ఆజ్ఞాపించినారు.

... ...

హైద్రాబాదు హైకోర్టులో చాలాకేసులు తీర్పుకాకుండా మిగిలియున్నందువలన సంవత్సరానికిగాను మరియిద్దరి న్యాయమూర్తులను ఎక్కువగా నియమించుటకై అంగీకరించినారు.

... ...

హైద్రాబాదు ప్రభుత్వము ఆలోచనసంఘము స్థాపించుచున్నారు. కావునసరిక్రమమైనట్టి సంఘములో కార్మికవర్గానికివారి ప్రాముఖ్యతకు తగినట్లుగా ప్రాతినిధ్యమియ్యవలెనని రైల్వేఉద్యోగ సంఘమువారు ప్రభుత్వానికి తీర్మానము ద్వారా తెలియజేసుకొన్నారు.

... ...

సీతారాంబాగ్ ఆర్యసమాజ కార్యదర్శిగారగు బదరీప్రసాదు గారు సెలవులేకుండా ఒక సభ చేసినందున వారినిఅరెస్టుచేసి విచారించుచున్నారు. అతన్నియిప్పుడుజమానతుపై వదలినారు. ౪౫ తారీఖునాడు మరలవిచారింపబడుదురు.

... ...

హైద్రాబాదునగరంలో శంకరయ్యఅనేఒక షావుకారు ప్రభుత్వంనిర్ణయించిన ధరకంటె యెక్కువధరకు గోధుమలను అమ్మినందున అతన్నిఅరెస్టుచేసికొని విచారించుచున్నారు. ఇతడు ౩౦-౮-రూపాయలకు ఒకపల్లాగోధుమలు ఒకనికి అమ్మినాడట. ఇతన్నిజమానతుపై వదలినారు. కేసుని చారింపబడుచున్నది.

... ...

మతశాఖలో ఆలోచనసంఘం ఏర్పాటుచేయుటకై హైద్రాబాదు ప్రభుత్వమువారు నిర్ణయముచేసి జరీదాలో ప్రకటించినారు. ఆసంఘములో హిందూముసల్మానులు సమానసంఖ్యలున్నూ అధికారులనధికారసభ్యులున్నూ ఉండవలసియుండును. వారు మతవిషయములలో వచ్చు చిక్కులనువిచారించి తమసలహాలనిచ్చుటయేగాక మరియువిజ్ఞప్తులు, వినతులు ప్రభుత్వానికి పంపించుదురు. ఈసంఘములో ౩౦మందికి తక్కువగాకుండా సభ్యులుందురు. వీరందరిని ప్రభుత్వమువారేనియామకంచేయుదురు. మతశాఖమంత్రిదీనికధ్యక్షుడు. మతశాఖాధికారి దీనికి కార్యదర్శి. సభ్యులలో ముగ్గురు హరిజనులకు ప్రత్యేకస్థానాలు ఈయబడినవి. ఈసంఘము సంవత్సరానికి నాలుగుమారులు సమావేశమగును. వీరెవరికి అధ్యక్షుడు సంఘముయొక్క అభిప్రాయానికి అంగీకరించవలసియుండును. అభిప్రాయభేదము అధ్యక్షునికి కలిగితే తనభిన్నాభిప్రాయముతో ప్రభుత్వమునకు పంపవలెను. అతడు మరలఆలోచించండి అని సంఘమునకు త్రిప్పిపంపును.

... ...

మ-ఘ-వ- నిజాంగారొక స్థానికపత్రికలో ఇట్లువ్రాసినారు- "కొన్ని సెలవుదినాలవల్ల పబ్లికుపనులు తగ్గుచున్నవి. ఎక్కువ పర్వాలు పర్వదినములకు సెలవియ్యవలెనని కాలో మనవిచేసిరి. ఈరాష్ట్రములో సెలవులు లెక్కకుమిక్కిలి ఉన్నవి. వాటినిగురించి పునర్విమర్శ కావలసియున్నది. వాటిని న్యాయముగా హద్దువరకు తగ్గించవలెను. ఎందుకంటేమీటింగులకు సర్కారు ఉద్యోగులకు ఇబ్బందికలుగుచున్నది. అందుచేత మతసంబంధమైనదానికి ప్రాముఖ్యమున్నదనుటలో ఎవరికిన్ని ఆక్షేపణములేకున్నను ఇప్పుడీ విషయములో సెలవుచెప్పుటకు వీలులేదు.

... ...

ప్రభుత్వ ప్రకటనలు

ప్రకటనశాఖద్వారా హైద్రాబాదుప్రభుత్వమువారు ౧౭౪౬ఫసలీనుండిప్రకటించినఆజ్ఞలనువిధి తృమావృత్తులలో ప్రకటనశాఖవారొక గ్రంథముగాప్రకటించినారు. దానినిప్రకటనశాఖాధికారులగు హాజీబాయిహిమ్మత్‌గారుప్పరూపానికి తెచ్చియు దిపకేసినారు. ప్రభుత్వమువారు రాష్ట్రాభివృద్ధివిదృష్టిలోనుంచుకొని కావించినఆజ్ఞలను ప్రోద్బలించియుంచుట దీని యుద్దేశముగా కనబడుచున్నది.

ఈగ్రంథములోమూడుభాగాలున్నవి. మొదటిదానిలో రాజకీయపరిపాలన సమస్యలున్నవి. రెండవదానిలోప్రజలవృద్ధికి సంబంధించినవున్నవి మూడవదానిలోఆర్థికవిషయాలున్నవి. ప్రభుత్వమువారుమతసంఘాలలో పరస్పరసామరస్యానికి పాటుపడినట్లు కొందరు బయటివారిఅండతోకలిగిన కొందరగాను మ్యొజమలు వారియుద్యాలను లోబడిరి. ౧౯౩౯లోప్రకటితమైన రాజ్యాంగసంస్కరణములవిధానపద్ధతి యందు కొంతలో ఓంపబడినది.

విద్యావిషయములో ప్రభుత్వమువారు ప్రత్యేకశ్రద్ధవహించినట్లు రెండవభాగము తెలుపుతుంది. విద్యావంతులలోనిరుద్యోగసమస్యను పరిష్కరించుటకు ప్రయత్నము చేయబడినది- భిక్షానిషేధమునుజరిగినదిందు చూపించినారు, హిందూవివాహములరిజిస్టరువిషయమిందుకలదు. ఆరాష్ట్రమందలివ్యాధులనునిరోధించుటకై చేసిన కృషియు కానవచ్చును. వైద్యసౌకర్యములవృద్ధి కలిగినది. గ్రామములలోనీటిసౌకర్యాలెచ్చినవి. వ్యవసాయకులకష్టాలను తొలగించుటలో ప్రభుత్వమువారి శ్రద్ధచూపింపబడినది. కరువుననుబట్టిరైతులయిబ్బందులను ప్రభుత్వమువారు తొలగించినది మూడవభాగమందు చూపింపబడినది. పరిశ్రమవృద్ధియు కావింపబడినది స్పష్టముచేయబడినది. మాసిపోవుచున్న పూర్వపరిశ్రములపునరుద్ధరణము జరిగినది.

ఈగ్రంథములో రాష్ట్రాభివృద్ధియేవిధముగా జరుగుచువచ్చినదో తెలుసుకొనుటకు వీలుకలుగుచున్నది.

మతశాఖకు ఆలోచనసంఘము ఏర్పాటైనప్పుడుఅందలి సభ్యులకు హైదరాబాదు నగరంవారికి తెలంగాణాహిందులు సభసభ్యులు జిల్లాలవారిని కేరళలు ఖద్దరు బట్టలు ఎక్కువగాధియ్యబడును. సభ్యులందరును సంఘములను జరుగుచర్యలనుబయటపెట్టమని ప్రమాణాలుచేయవలెను. అనిప్రభుత్వమువారు ప్రకటించారు.

... ...

హైద్రాబాదునగరం శిక్షణప్రచారక మండలివారు మహాదేవదేశాయి స్మారకసభనుచేయుటకు తలచియుండిరి. వారికి ప్రభుత్వము సెలవియ్యలేదు. (రయ్యత్)

యుద్ధములో గాయములుపొందినవారికి చికిత్సలో అవసరమైనప్పుడు రక్తమును ఇంజెక్టు చేయవలసియుండును. అందుకై ప్రజలందరు రక్తమునుదానముచేసి యుపకారము చేయవలెనని గౌ॥ హైద్రాబాదు రెసిడెంటుగారు ప్రజలను కోరుచున్నారు.

... ...

భారతదేశానికి సింహళంకొబ్బెర

సింహళంకొబ్బెరనంతా బ్రిటిష్ప్రభుత్వముయొక్క ఆహారశాఖవారుకొనివేసినారు. అందులో కొంతభాగమును భారతదేశమునకిచ్చుచున్నారు.

భారతదేశపు కాంగ్రెసుకు

అమెరికా కార్మికుల విజ్ఞప్తి

అమెరికాసంయుక్తరాజ్యములో న్యూయార్కుస్టేటు లేబర్ ఫెడరేషనువారు ఆమోదించిన ఒకతీర్మానముతో భారతదేశపుకాంగ్రెసు శాసనోల్లంఘనోద్యమమును ఉపసంహరించవలెననియు, యుద్ధంలోవిజయంకలిగినప్పుడు ఆకాంగ్రెసుయొక్క కోరికలలో న్యాయమున్నదని సిద్ధించుటకుతాముతమచేతనైనదంతయుచేయగలమనియు విజ్ఞప్తిచేయబడినది. మరియుశత్రువులవశములోపడకుండనియు భారతదేశ్యమునుప అర్ద్రోలిపై నాత్సీవాదానికిని అసియాఖండపుప్రజల స్వాతంత్ర్యానికిని భంగపాటుకలిగించవలదనియు ప్రతిఘటనచర్యలుచేయుటవల్ల భారతదేశపునిజమైనమిత్రులందరూ దుఃఖింతురనియు ఆవిజ్ఞప్తిలో చెప్పబడినది- స్వతంత్రజాతులందరికిని సమానముగుశాంతిని నిర్మించుటలో భారతీయులుఅమెరికాప్రక్క చేరవలెనని కోరబడినది.

ఆకస్మిక కాంగ్రెసు కార్యాలయము

అలహాబాదు, ఆగస్టు౩౦

ఒకయింటిడాబాపైనిన్న రాత్రి అకస్మికముగా జిల్లానగర కాంగ్రెసుసంఘాల కేంద్రము ఏర్పాటుచేయబడినది. ఒకరు మొదటిడాబామీదనుండి వివాదాలుచేయుచు ఉపన్యసించెను. క్రిందకొద్దిసంతో ఊరేగింపుగాదుమదైనది. పోలీసులువచ్చి గుంపునుచెదరగొట్టి, ౩౦ మందిని అరెస్టుచేసి, ఆ డాబాను వశపరచుకొనిరి. (అ-ప్రె)

రాజా బహద్దరుగారి జన్మదినోత్సవము

బాలికల ఉన్నత పాఠశాలా ప్రశంస

(శ్రీమతి ఎ. కమలావతీ దేవి గారు బోధనా ధ్యక్షత పాఠశాలోపాధ్యాయిని)

గతగురువారము ౨౭-౮-౧౯౪౨ వ తేదిన రాజాబహద్దర్ వెంకట రామారెడ్డి ఓ-బి-ఇ-గారి జన్మదినోత్సవము జరుపబడెను-నాటి ప్రేక్షక స్థానములోనుండు భాగ్యము నాకు లభించినది- తద్దంతర్యోత్సవ విశేషములను గురించి నాకు తోచిన అంశములను వ్యక్తీకరించుటవిధియని భావించి తెలుపుచున్నాను.

నాటి కార్యక్రమము రసవంతమైనదనుటకు ప్రక్రియాదిగానుండి తుదివరకు మూడుగంటలకాలము ఇంద్రజాలమనిపించినదనుటలో సందియము లేదు. బాలికలలో ప్రతిబింబించిన సభాసదులయుత్సాహమే సాక్షి. రాజాగారి జన్మదినోత్సవమున బాలికలయుత్సాహము సర్వవిధముల ప్రకటితమగుచున్నది. వారి కోమలగాత్రములు కురిపించిన అమృతధారలు సభికులను ముగ్ధులను జేసినవి. వారు ప్రదర్శించిన వ్యాయామ సాధనలను అప్పుడప్పుడు తిలకించుచుండెను- ఆ నాటి యుత్సవమునకెల్ల నేవిధానమగు విధానము గాంభీర్యమును కొనసాగించినదనుటకు సందియము లేదు.

బాలికల తరగతులకు సంబంధించిన అంశములు విద్యావిషయములలో బాలికలకు గల భాగ్యమును వ్యాపింపజేసిన దాని సంబంధమైన శాస్త్రములను పరిశీలించి బాలికల ఉన్నత పాఠశాల వారు ప్రదర్శించిన ఆత్మస్థైర్యము ప్రేక్షకుల మానసంబున సంతృప్తి కలిగించక యుండదు.

సభాధ్యక్షతను, ఆసమయమున సభ్యులు ఆశ్వాసించిన అనేక విధములగు లోపములు లేకుండిన కారణమున మా మువారలకు ప్రతినాటక కార్యము నూతనోత్సాహమును గొల్పుచుండెను-

పాఠశాల యందుగల ప్రతిభా ప్రాధాన్యమును విదితము చేయుటకు ఉద్దేశముతో బహువిధ కార్యక్రమములు సమీకరింపబడిన వివిధ విషయములు పఠింపబడెను- ఆదినుండి అంతమువరకు శ్రీ రాజాగారిని ధన్యవాదములతో సత్కరించుచు బాలికలు పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కార్యక్రమమును ప్రశంసించుట యుక్తము-

శ్రీమునలకోరినవారలు ఏడుగురుండుట ప్రపంచమునకు రాజాగారిని పోలిన సప్తవ్యక్తులు గలరు- పాఠశాల విద్యార్థినుల అభ్యాసఫలముగ వారల వైపుగల వ్యక్తిసామర్థ్యము ఆకారరేఖాదులందు కేవలము వ్యక్తిరేఖమైన భావ్యాలేశ ధారణమును మాత్రము దోషరహితముగానుండి హాస్యరసమును లిఖించుటలో ప్రథమస్థానమలంకరించియుండెను- భరత నాట్యము, సంగీతము కోలాటము ఇత్యాదికళలకు పాఠశాల పునరుద్ధారణ మొనరించుచుండుట తథ్యము. ఈ కళలయందభిరుచి కల్పించుచున్న ఈ బాలికలు భావిమాతలగుటయనది వ్యక్తము- ఇంకొకమాట ప్రస్తుత దేశస్థితి, రైతులదుస్సహ దారిద్ర్యత వనయవ్వన అనుభవము పొందిన ఆశ్చర్యకర్తనము ప్రకటించి ప్రస్తుత దేశచరిత్రజ్ఞానముద్వారా దేశహితైకపాటవాభిలాషను బాలికలలో నుబోధించుట ఎంతయు మెచ్చదగియున్నది- పూర్వవిద్యార్థినులు పాఠశాలాభిమానమునకు విద్యాకారకులగు మహా వ్యక్తులందున్న భక్తిభావము నిట్టి సందర్భములయందు చాటుటయు మెచ్చదగినదే.

బియ్యపు ఎగుమతివద్దను కేకలు

కోత్త, ఆగష్టు ౨౭

చాలా బియ్యము బారిసాలు జిల్లానుండి బెంగాలు ప్రభుత్వము చేయనిడి ఇతర జిల్లాలకు పంపబడుచున్నదన వదంతి వలన, కొందరు బారిసాలు యువకులు కాంగ్రెసు నినాదాలు చేయుచు ఆ బియ్యము ఎగుమతి నిలిపివేయుటకై స్టీమర్ స్టేషనుకు పోయినట్లు బారిసాలు నుండి ౨౦ ఆగస్టు వార్త వచ్చినది- పోలీసులు గుంపును చెదరగొట్టిరి- అప్పుడు కొందరు అరెస్టు చేయబడిరి గాని ఆయువకుల్లో కొందరిని వదలిపెట్టిరి- కొందరికి మాత్రము శిక్ష విధించబడినది-

(అ-ప్రె-)

మునగాల ఆంధ్రమహాసభ

పత్రికాప్రకటనము

ఈ గ్రామము అత్రాఫు బల్దా జిల్లాలో చేరినది- ఇది కాజీపేట స్టేషనుకు రమారమి దూరమున గలదు- గ్రామములో నివసించు అనేక కుటుంబములు ఉన్నవి- ఆ గ్రామములలోని యిదివరకే పెద్ది అందువలన ఇతర గ్రామములనుండి ప్రతివస్తువును కొరకు యిక్కడకే వచ్చెదరు- ఇక్కడి ప్రజలు రోగములచే బాధపడుచు వైద్యుడు లేక మరణించుచున్నట్లు తెలియుచున్నది- బీద ప్రజలు పట్నమునకు వచ్చి రోగములకు మందు కొనుట బహుకష్టము- సర్కారువారికి గూడ తెలుపుకొంటిమి- కాని వారి అనుజ్ఞ యింతవరకు లభించలేదు- యిప్పుడు దాదాపు గ్రామమునకు పైగా కుష్ఠురోగులు గలరు- వారలను చూచి గ్రామములోని ప్రజలందరు భీతిచెందుచుండిరి- ప్రభుత్వము వారు మా యెడల త్వరలో ఒక సహాయక వైద్యాలయమును ఏర్పాటుచేసిన యెడల ప్రజలు సుఖముగానుండగలరు.

ఇట్లు
జూకారెడ్డి

నైజాం స్టేటు రైల్వే

నోటీసు

సర్వ ప్రజలకు తెలియజేయడమేమనగా ౧౦ సెప్టెంబరు ౧౯౪౨ మొదలుకొని ఈ రైల్వేలో ఆసిఫాబాదుకు సంబంధించిన నల్లగొండ అవుట్ ఏజన్సీ మరియు వరంగల్లుకు సంబంధించిన కరీంనగర్ అవుటు ఏజన్సీలకు అన్నిరకముల ఎగుమతి దిగుమతులకు లోకల్ గాగాని త్రూగా గాని బుక్కింగు ఆపివేయబడును-

చీఫ్ కమర్షియల్ మేనేజరు

భారతదేశములో అల్లరులు

బీహారు రాష్ట్రము

బెట్టియా:—ఆగస్టు ౨౬ తారీకున బెట్టియా లో [illegible]

సంబల్‌పూర్ గ్రామాలలో కాల్పులు

[illegible]

(అ. ప్రె.)

లక్నో

[illegible]

బొంబాయి

[illegible]

మధుర మునిసిపాలిటీ రద్దు

[illegible]

కల్లు గీతచెట్లు నరుకుట

[illegible]

పత్తిపాట

పల్లెపాటలు

[ఈ క్రింది పల్లెపాటను బ్రాహ్మణపల్లె గ్రామము శ్రీ కొండవ రామారెడ్డిగారు ఆవులకొం కిందటనే పంపియుండిరి—వారు వివ్వదివిన్న [illegible] గో. ప.]

[illegible]

ఉమ్మడి జీవనము?

[illegible]

బెంగాలు

[illegible]

పత్రికాసంపాదకునకు శిక్ష

[illegible]

బెంగుళూరు గడబిడలు

[illegible]

బ్రెజిల్ సుగూర్చిన విశేషాలు

బ్రెజిల్ సుగురించి ఈ ఆగస్టు ౩౦వ తారీకున హిందూపత్రికలో వ్రాసిన ఒక వ్యాసమందు ఈ క్రిందివిషయములు తెలుపబడినవి—

బ్రెజిలు అమెరికా సంయుక్త రాష్ట్రముకంటె కొంచెము పెద్దది—ఆస్ట్రేలియాకంటె ఎక్కువ [illegible]

[illegible]

దేశంలో రాకపోకల సౌకర్యాల విధ్వంసము

సర్. సి. పి. గారు చూచిన అనుభవము

[illegible]

[illegible]

[illegible]

జి. రఘునాథ్ మల్

బ్యాంకర్

అబిడ్‌రోడు హైదరాబాదు—దక్కను.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో [illegible]

బ్రాంచిలు:—

[illegible]

దేశములో అల్లరులు

మధ్యరాష్ట్రంలో పత్రికల నిర్బంధాలు

నాగపూరు, ఆగస్టు ౨౯

చాందానుండి వెలువడుచుండు "ఉజాలా" ఇబల్పూరునుండి వెలువడుచుండు "సారథి" అను పత్రికలు శాంతిభంగకరమైన కాంగ్రెసు ఉద్యమమును ప్రోత్సహించు ఉద్దేశ్యముతో పత్రికలవిషయమున విధించిన ఆజ్ఞలను విపరీతముగ ధిక్కరించినందువల్ల ఆ పత్రికలను ఇక ఆరు నెలలవరకు ప్రచురించరాదని ఆజ్ఞ చేయబడినదని ఒక ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడినది.

కరపత్రములను పంచిపెట్టినందుకు గాను దౌర్జన్యములకు పురికొల్పుటకై ప్రయత్నములు చేయబడినవి. ఇట్టి పత్రికలు ఇప్పుడు తగ్గిపోవుచున్నవి. ఈ పత్రికలను ప్రచురించుటలో ఉన్నవారని అనుమానితులైనవారల కొందరు అరెస్టు చేయబడినారు.

బేటుల్ జిల్లాలో ముల్తాయి తాలూకాలో ఒక గ్రామమునకు సాయుధులైన పోలీసులు కొందరు అల్లరిదారుల కొందరిని అరెస్టు చేయుటకై పంపబడిరి. ఆ పోలీసులపై జనులు అల్లరులను చేసినవి. పోలీసులు తుపాకులను పేల్చిరి. అందుచే ఒకరు మరణించెను, ఇద్దరు గాయపడిరి. ౧౫ మందిని అరెస్టు చేయనైనది.

కాశీలో సుమారు ౧౫౦ మంది మొదట రైలు స్టేషనునొకదానిని తర్వాత పోలీసుస్టేషనునొకదానిని తగులబెట్టుటకు ప్రయత్నించగా వారలపై తుపాకులను పేల్చవలసివచ్చెను. అందుచే ఒకనికి ప్రాణభయము లేనిగాయములయ్యెను, ఇద్దరికి గాయములయ్యెను. (అ-ప్రె)

పాట్నా, ఆగస్టు ౩౦

ఆగస్టు ౧౩వ తేది భక్త్యార్పూరు రైలుస్టేషను వద్ద బ్రిటిషు విమానదళంలో చేరిన ఇద్దరు కెనడా దేశీయులను చంపుటకు కారకులైనవారిని అరెస్టుచేసి దండించుటకు తోడ్పడగల సమాచారమును అందజేయువారికి బహుమానమివ్వబడునని బీహారు ప్రభుత్వమువారొక ప్రకటనలో తెలుపుచున్నారు.

ఇదే విధముగా ఆగస్టు ౧౫వ తేదిన మార్వాడ వద్ద ఒక బ్రిటిషు అధికారిని నలుగురు తరసతో ద్రోగులను చంపినందుకు కారకులైనవారలను అరెస్టు చేసినందులకు ఉపకరించు సమాచారమును అందజేయువారికి రూ. ౫,౦౦౦ల బహుమతి ఇవ్వబడునని కూడ ప్రభుత్వ ప్రకటన చేయబడినది.

(అ-ప్రె-)

ఛత్రపూరులో ఒక సర్కారు గిడ్డంగిని పేల్చివేయబడెను. ఈ అకృత్యము చేసినవాడింకను దొరకలేదు.

[అ-ప్రె.]

లాహోరు, ఆగస్టు ౨౯

అఖిల భారత మహిళా సేవకసంఘముయొక్క అధ్యక్షురాలగు శ్రీమతి రాజేశ్వరి నెహ్రూగారు డెప్యుటీకమీషనరు ఆజ్ఞను ఉల్లంఘించినందుకు అరెస్టు చేయబడినది.

(అ-ప్రె-)

కలకత్తా, ఆగస్టు ౨౯

బెంగాలు ప్రధానిగారు కోరినందువల్లను, ఢిల్లీలో అఖిలభారత పత్రికా సంపాదకమహాసభయొక్క స్థాయిసంఘమువారు చేసిన తీర్మానము ననుసరించియు ఇంతవరకు ఆగస్టు ౨౧వ తేదిన ప్రచురణ ఆపివేయబడినటువంటి ౧౫ భారతీయపత్రికలు ఆగస్టు ౩౧వ తేదినుండి ప్రచురణ చేయబడునట్లు ఆ పత్రికల సంపాదకులును యజమానులును నేటిసాయంకాలము తీర్మానము చేసికొనినారు. (ఆ-ప్రె-)

బొంబాయి ఆగస్టు ౨౯

బొంబాయి ఖుఫ్యాపోలీసులకొకపై బొంబాయి జిల్లా మేజిస్ట్రేటు కాంగ్రెసు సోషలిస్టువాదులగు పురుషోత్తందాస్ త్రికందాస్, మరియు నిర్మల్‌శర్మ అనువారు తీయవలసి తప్పించుకొనిపోయిరి. వారి పేరులుని ప్రకటన చేసినారు. ఆయిరవునకు ఒక నెలలోగా పోలీసులకు వశపడుకలేనిపక్షమున వారి ఆస్తి స్వాధీనము చేసికొనబడునది. వారలయింటి సోదాచేసి కొంతఆస్తి నీరిసికొనిపోయినారు. అ-ప్రె.

స్త్రీల అరెస్టులు

కరాచి, ఆగస్టు ౨౯

సెషనుదయము నగర మేజిస్ట్రేటు న్యాయస్థానములో కొన్ని ముద్రితపత్రములను నిషిద్ధములైన వాటిని పంచిపెట్టినందుకై ఇద్దరు స్త్రీలు అరెస్టు చేయబడినారు. యు-ప్రె.

పత్రమును చదివినందుకు అరెస్టు

పూనా ఆగస్టు ౨౯

నిషిద్ధమైన కరపత్రమునొకదానిని చదివినందుకై ఒకడు అరెస్టు చేయబడినాడు. యు-ప్రె

సూరత్ ఆగస్టు ౨౯

ప్రభాతఫేరీలు జరిపినందుకై అరెస్టు చేయబడియుండినట్టి సరయూబాల పాండ్య, విశ్వేశదేవు, సత్యార్ కోటి అనువారలకు ౬ నెలల ఖైదు శిక్ష విధించబడినది.

ప్రబోధక వ్యాసాలు వ్రాయుచున్నారు నేడు వదిమంది అరెస్టు చేయబడిరి. యు-ప్రె

పాట్నా, ఆగస్టు ౩౦

మాన్విలో ఇంతవరకు దాడిసమయములో ౧౧ పోలీసులు చంపబడి ఒకడు గాయపడ్డడని ఒక ప్రభుత్వ ప్రకటనలో ఉన్నది. [అ-ప్రె]

అంబాలా, ఆగస్టు ౨౯

అంబాలా కంటోన్మెంటు విద్యార్థి పల్లవరూప్ గ్రామమునుండి ఆయుస్సును అరెస్టు చేయబడినారు. కరపత్రముల అక్షేపణీయమైన ప్రచారము చేయుచుండగా ఒకరు అరెస్టు చేయబడినారు.

(అ-ప్రె-)

లక్నో, ఆగస్టు ౩౦

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వపు విష్ణులేఖముగా విడుదలలో ఇట్లున్నది:-

మధురాజిల్లాలో బృందావన్‌లో పోలీసుస్టేషనుపై అల్లరిచేయబోయిన ఒకగుంపుపై పోలీసులు కాల్పులను చేయవలసి వచ్చెను. అందుచే ఒకరు చచ్చిరి, ముగ్గురు గాయపడిరి.

చరాస్తి జప్తు

క్రొత్తఢిల్లి, ఆగస్టు ౨౯

చందూలాల్ అను కాంగ్రెసు నాయకుని చరాస్తిని పోలీసులు నిన్నదయము జప్తుచేసికొనినారు. చందూలాల్ ఒక నెలలోగా పోలీసులకు వశపడి అరెస్టు కావలెనని నోటీసు ఆయన యింటిగోడపై అంటించబడినది. (అ-ప్రె-)

అహమ్మదాబాదు, ఆగస్టు ౩౦

అహమ్మదాబాదు పురపాలకసంఘపు బళ్ళలో దువారు నేడు సమావేశమై బళ్ళకు పిల్లలెవ్వరును వచ్చుచుండనందున బళ్లను, గరగదఫ్యాక్టరీల విషయంలో జరిగిన లాఠీచార్జీలలో ఉంటున్నందుకును బళ్ళను ఇంకను మరికొంత కాలము మూసివేయుటకు తీర్మానము చేసినారు. (అ-ప్రె-)

బొంబాయి ఆగస్టు ౩౦

నగరంలో అనేకస్థలాలలో పతాకావిష్కరణము జరుప ప్రయత్నించినందులకై ౧౫ మంది కాంగ్రెసువారలు అరెస్టు చేయబడినారు. పతాకావిష్కరణోత్సవమును పోలీసులు జరుపనీయలేదు. అనేకస్థలాలలో కూడిన జనులగుంపులను పోలీసులు తరిమికొట్టిరి.

లాల్‌బాగ్ ప్రాంతములో కొన్ని ట్రాంకారులు ఆపివేయబడినవి. ఒక బస్సుపై రాళ్ళు రువ్విరి. అక్కడి దుకాణాలను మూసివేసిరి. కొన్ని బస్సులను వారలు సమ్మెకట్టిరి. (అ-ప్రె-)

గోలకొండ గ్రంథాలయం

వీరశైవ మహాత్ములు

శ్రీమతం సిద్ధలింగయ్యగారిచే రచితము. పుటలు ౩౨౨. వెల ౧-౮-౦లు. దొరకుచోటు: శివధర్మ గ్రంథమాలాఫీసు, సికింద్రాబాదు దక్కను.

ఇది నాగసూరు బ్రహ్మారాధ్యతులగు పండిత శ్రీ కాశీనాథశాస్త్రిగారి కన్నడకృతికి తెలుగు అనువాదము. ఇందు పంచపీఠాధిపతులు, సంస్కృత భాషాగ్రంథకర్తలు, గొప్ప మహాత్ములు ౫౫ మంది శివాచార్యుల చరిత్రలు భక్తిగౌరవముతో స్మరింపబడినవి. జీవితకథలు అత్యంత సంక్షిప్తములుగానున్నవి. ఇంకను వివరముగా నుండినచో బాగుగనుండి యుండును. చారిత్రక దృష్టితో వ్రాసినట్లు కనబడదు. భాష సుగమము గానున్నది. వీరశైవులకు పఠనీయము. శివాద్వైత సిద్ధాంతాదులను గూర్చిన చక్కని పీఠిక గ్రంథారంభమునగలదు.

భక్తశిరోమణి-ఉద్ధవుడు

ఇది "ప్రేమీభక్త-ఉద్ధవ" అను హిందీగ్రంథమునకు అనువాదము. అనువాదకులు భాగవతము శ్రీ తారామశర్మగారు. తత్వబోధిని గ్రంథమాలలో ప్రథమపుష్పము. పుటలు ౫౩ వెల ౦-౧౦-౦ ప్రకాశకులు హెచ్-ఆర్-శర్మ, ౧౨-౩ రెకమ్మరి గడ్డ, మెదకు.

ఇదియొక చిన్న వచనకావ్యము. పరమభక్తుడగు ఉద్ధవుని చారిత్రము భాగవత కథానుసారముగా రచింపబడినది. మధురనుండి శ్రీకృష్ణుని సందేశమును గైకొని ఉద్ధవుడు వ్రజమునకేగి తెలుపుట, నందయశోదాదులు, గోపికలు, రాధ మున్నగువారు శ్రీకృష్ణవిరహమును సహించక చూపిన భక్త్యావేశము, ప్రేమపూరితవాక్యములు వివిధ ప్రకరణములందు రసోదంచితముగా వర్ణింపబడినవి. శ్రీకృష్ణుడు ఉద్ధవునకు చేసిన ఉపదేశము, మహత్తరమైన ఉపదేశము, సుగమముగా రచింపబడినది. విషయము మనోహరమయినది. వర్ణనలు మనోహరమయినవి. శైలి మనోహరమైనది. ఈ ప్రథమపుష్పము సౌరభము సర్వత్ర వ్యాపించునుగాక!

జబల్పూరు, ఆగస్టు ౨౯

సాగర్ జిల్లాలో గర్హకోటలో పోలీసుస్టేషనుపైబడి అక్కడివారలను రాళ్ళతో కొట్టినందుకై సుమారు ౩౦ మంది అరెస్టు చేయబడినారు.

[అ-ప్రె.]

మదరాసు, ఆగస్టు ౩౦

ప్రభుత్వ ప్రకటనలో ఈ క్రింది విషయాలున్నవి.

నెల్లూరు జిల్లాలో కావలిలో జిల్లాబోర్డు హైస్కూలు హెడ్మాస్టరుగారికి నిప్పంటించుట కైయత్నము జరిగినది. కాని రాత్రి కాపలావాడు వెంటనే దానిని కనుగొని నివారించెను. ఇద్దరు అరెస్టు చేయబడినారు.

ఉత్తర ఆర్కాడుజిల్లాలో పావపాకంలో విశ్వనాథవారి ఇన్స్పెక్షను బంగళాకు నిప్పంటించబడెను. అందువలన రూ. ౧,౦౦౦ల నష్టమయ్యెను. ఆమ్నెస్టి ప్రక్క పల్లెపైనమ్మది జాగ్రత్తవహించే విషయము ఆలోచనలో నున్నది.

కర్నూలుజిల్లాలో నంద్యాలలో ఒక్కడిప్యూటీ ఇన్స్పెక్టరుగారి కార్యాలయము ఆగష్టు ౨౭వ తేది రాత్రి నిప్పంటించబడినది.

(అ-ప్రె-)

సరిహద్దురాష్ట్రంలో కల్లుపికెటింగు

పెషావరు ఆగస్టు ౨౯

సరిహద్దురాష్ట్రంలో కల్లుకొట్లవద్ద పికెటింగు ప్రారంభమైనది. ౧౫౪ వాలంటీర్లు వరుసగా ఉదాసీనముగా జరుపుచున్నారు. ఖాన్ అబ్దుల్ గఫారుఖాను గారు తన ప్రధానానుచరులతో సన్నిహితముగా ఆలోచనలు చేయుచున్నారు. ఇంతవరకు ఎట్టి తీర్మానములును గాని చేయబడినట్లు తెలియుటలేదు. —ప్రె.

చందా వివరాలు
సంవత్సరము చందా 2 హాలీ రూపాయిలు
ఆరునెలలకు „ 1-10-0 „
బ్రిటిష్ ఇండియాలో సం|| చందా ఒక డాలరు
విడిప్రతిక 0-0-2
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

8

Volu 17 — No 35 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 3—9—1942

భారతదేశంలో అల్లరులు

సంతెనవాశనం చేయు ప్రయత్నము

లక్నో, అగస్టు-౨౭-

ప్రభుత్వప్రకటనలో యున్న క్రింది వివరాలు తెలుపబడినవి [illegible] గ్రామంలో రాత్రివేళను [illegible] అనుమానాస్పదముగా ... [illegible] ... ఒకరు చనిపోయిరి ... [illegible]

అ-ప్రె.

ఒరిస్సాలో ఉద్యమకారుల [illegible]

కటకం అగస్టు-౨౭-

[illegible] ౧౨ గ్రామాలపై [illegible] సామూహిక జుర్మానా విధించబడెను ... కటకం జిల్లాలో ౬ గ్రామాలపై ... [illegible] జుర్మానా విధించబడెను.

అ-ప్రె.

[illegible] మూడుమిల్లుల మూత

కలకత్తా, అగస్టు-౨౭

[illegible] పరిస్థితులు [illegible] ... [illegible] (అ-ప్రె-)

దేశబంధుగుప్తగారి అరెస్టు

[illegible], అగస్టు-౨౯-

[illegible] సంపుటములను, 'తేజ్', దిన [illegible] అనుదేశబంధు గుప్తగారిని [illegible] క్రింద అరెస్టు చేసిరి. గుప్తగారిని [illegible] నుండి రెండు [illegible] తీసికొనిపోయిరి-

[అ-ప్రె-]

[illegible] విద్యార్థులసమ్మె

మదరాసు, అగస్టు ౨౭

[illegible] ... పాఠశాలలకు హాజరైరి-

(అ-ప్రె-)

సంయుక్త రాష్ట్రగ్రామంలో తుపాకి కాల్పులు

లక్నో, అగస్టు౩౦

సంయుక్తరాష్ట్రప్రభుత్వం ఇట్లు ప్రకటించు చున్నది.

అగస్టు ౨౮,౨౯ తేదీరాత్రి [illegible] ... ఒక స్టేషనుపైదాడి గావించ యత్నించినపుడు పోలీసు లు తుపాకులు ప్రేల్చుట జరిగెను- ఈకాల్పుల మూలమున [illegible] గాయపడినట్లు నమ్మబడు చున్నది-

[illegible] జిల్లాలలో కొన్నిగ్రామాలపై సామూహిక జరిమానాలు విధింపబడెను- ఇతరత్ర పరిస్థితులు శాంతంగానున్నవి-

(అ-ప్రె-)

'సంగ్రామ దినము'

(మ-వి-) సదాశివపేట-

గ్రామకులీలు శ్రీ [illegible] బసవరాజు గారి అధ్యక్షత క్రింద "సంగ్రామదినము అచరించబడె ను- [illegible] ... [illegible] ప్రదర్శించిరి.

దేశాంతరములందును, భారతదేశమందు వివిధ ప్రాంతములందును పనిచేయుచున్న సైనికులకు "క్రిస్మస్ అండ్ న్యూఇయర్ బహుమతుల" పెట్లకై

విజ్ఞప్తి

క్రిస్మస్ పండుగయు, సంవత్సరాదియు సమీపించుచున్నవి. ఇవి మిత్రులు పరస్పరజ్ఞాపకార్థము బహుమతులిచ్చుకొను తరుణములు. ఇట్టిసమయమున తమబంధువులను కుటుంబములకును దూరముగా సముద్రతీరమై తమసర్వస్వమును ... ప్రాణములొడ్డి పోరాడుచున్న సైనికులకై ప్రజల సద్భావములు మరలుచున్నవి. వీరు అంత్యదౌర్జన్యరహితముగు ప్రపంచమున మానవులు సుఖముగా నుండుటకై పోరాడుచున్నారు.

మధ్యప్రాచ్యరంగములందును, ఇరాఖ్, ఇరాన్ దేశములందును, ఇండియాయందును పనిచేయుచున్న ప్రతి సైనికునకు ఒక్కొక్క "క్రిస్మస్ అండ్ న్యూఇయర్ బహుమతి"ని పంపుటయుద్దేశ్యముతో ఒక అఖిలభారతప్రణాళిక తయారైనది. సైనికులకొరకు మంచిబహుమతులను, తినుబండములనుగల ప్రత్యేక పెట్టెలు తయారు చేయబడును.

పదేసిరూపాయల విత్తముగాని, దానికన్నయెక్కువ విత్తముగాని ఈ క్రిస్మస్ బహుమతుల నిధికై విరాళములుగా ఇవ్వవలసినదని మేము విజ్ఞప్తి చేయుచున్నాము. మా యీ విజ్ఞప్తి, పల్యారవ్యాదయములను చలింపజేయునని మేమాశించుచు, సెప్టెంబరు ౨౫ తేదిలోపుగా ఈపెట్లు హైదరాబాదు విడిచిపెట్టిపోవలెను. అందుచే వెంటనే మా విజ్ఞప్తి యాదరింపబడునని ఆశించుచున్నాము.

Sheharry [signature]

M. K. Graney [signature]

దేశాంతరములందును భారతదేశమందు వివిధ ప్రాంతములందును పనిచేయుచున్న సైనికులకు "క్రిస్మస్ న్యూ ఇయర్ బహుమతులు"

మీ స్నేహితులకు క్రిస్మస్ కార్డులను, బహుమతులను పంపుటకుగాని ఈ యేడుకూడ అట్టిమిగిలిన మొత్తమును సిపాయీల కొరకు ఏర్పడిన "క్రిస్మస్, న్యూఇయర్ బహుమతులనిధి"కి ఇవ్వవలసినదిగా ప్రజలు కోరబడుచున్నారు.

చందా ఇచ్చువారు తమ రు. 10 బి.జి. లేక హాలీ (లేక పదిపైగనున్నను ఎంతైననుసరే) చందాను చెక్కు మూలముగాగాని, నగదుమూలముగాగాని, మనియార్డరు మూలముగాగాని ఈక్రింది చిరునామాకు పంపవలెను (దీనికి ఒక రసీదు ఇవ్వబడును)-

యానరరీ ట్రెజరర్,
"1942 క్రిస్మస్, న్యూఇయర్ గిఫ్ట్ ఫండ్,"
హైకాన్సు ఆఫీసు సెటనున్న టెంపోరరీఆఫీసు,
సైఫాబాద్ రోడ్డు [హైదరాబాదు దక్కను]
లేక
అనరరీ సెక్రటరీ,
ది రెడ్ క్రాస్,
కె. ఇ. ఎమ్. హాస్పిటాల్, సికింద్రాబాద్

ప్రతి పదిరూపాయల చందాకును చందాయిచ్చినవ్యక్తి తన సంతకమును, చిరునామాయును గల 6" + 4" కంటె పెద్దదిగాని ఒక కాగితపుముక్కను పంపించవలెను ఈ సొమ్ము కమిటీ వారు ప్రతిపెట్టెయందును ఉంచుటకు ఏర్పడిన ఒక కార్డుపై అతుకుదురు. దీనిపై వివిధభాషలలో సైనికులకొరకు చందా ఇచ్చువారి శుభాశయములు, శుభాశీస్సులుండును, ఎట్టికాగితమైనను పరవాలేదు. కాని ప్రత్యేకముగ ఇందుకొరకు అచ్చొనర్చిన్నపు [illegible] ... పెద్దదిగా మాత్రముండును, వీనిమాలు పెందలైన ప్రదేశము ఉండునట్లు అభిలషించును.

పదిరూపాయలకంటె తక్కువచందా ఇవ్వగోరువారు తమ స్నేహితులతోకలిసి పదిరూపాయలు పూర్తిచేసుకోవలెను.

ఆఫీసులు, క్లబ్బులు, పాఠశాలలు కాలేజీలు, వైద్యాలయాలు మున్నగుసంస్థలు ఒకరిని చందాలవసూలు చేసి పంపుటకై ఎన్నుకొనవచ్చు. [ప్రతి పదిరూపాయల చందాతోడను చందాదారుని సంతకము చిరునామాగల స్లిప్పు లుంచుటమాత్రము మరవకూడదు]

హైదరాబాదు, సికింద్రాబాదు శ్రీ ఒక కమిటీవారు ఈబహుమానములుకొని ప్యాకింగుచేసి పంపుదురు, [ఏ వస్తువులు బహుమతులుగా కొనబడినవో పత్రికలలో ప్రకటించబడును.

6,600 మంది సైనికులకొరకు 220 బహుమతుల పెట్లు పంపవలెనని ఆశింపబడుచున్నది.

....

ది అనరరీ ట్రెజరర్,
"1942 క్రిస్మస్ అండ్ న్యూఇయర్ గిఫ్ట్స్ ఫండు."
హైకాన్సు ఆఫీసు,

ఇందుతో చేసు { చెక్కు, నగదు, మనియార్డరు మూలముగా } రు...... సైనికులకొరకు ... క్రిస్మస్ అండ్ న్యూఇయర్ బహుమతిపెట్లకై పంపుచున్నాను

చిరునామా ______

పేరు ______

చందాదారుడు:
చిరునామా ______
పేరు ______

దీనికొరకు ప్రత్యేకముగ తయారుచేయబడిన క్రిస్మస్ అండ్ న్యూఇయర్ కార్డుపై ఇది అతికించబడును- దీనిపైచార్మినార్ యొక్క చిత్రమును ఈక్రిందిమాటలు వివిధభాషలలో నుండును-
"శుభమస్తు, మాశుభాశీస్సులు"

బ్రిటనులో శ్రీ రామస్వామి మొదలియారుగారి పని

పత్రికవిలేఖకులతో సంభాషణ

కరాచి అగస్టు-౨౯-

సర్-ఏ- రామస్వామి మొదల్యారుగారు బ్రిటిషుయుద్ధమంత్రివర్గములో యిండియా ప్రభుత్వప్రతినిధిగా నియమించబడినందున అందుకై బ్రిటనుకొరకు నేడుకరాచివచ్చిరి-ఇక్కడపత్రికా విలేఖకులు వారినికొన్నిప్రశ్నలడిగిరి- వాటికి రామస్వామిగారు జవాబులిచ్చిరి-

ప్ర-భారతీయులందరును మనఃపూర్వకముగా యుద్ధములో మిత్రమండలికిసహాయము చేయ గలయునని భారతరాజకీయసమస్యను వెంటనే పరిష్కరించవలెనని మీరు యుద్ధమంత్రివర్గము వారికి తెలుపుదురా?

ఉ-యుద్ధకార్యములుమిక్కిలి [illegible] అవసరములైన అన్నిసంగతులను నేను తెలుపుటకేవిధమైనఆటంకముగాని లేదు-

[illegible]

... ఇదివరకుఇరుపక్షములవారును తప్పులనుచేసి వారు-వాటినిపూర్తిగామరచిపోవలెను- రెండు పార్టీలవారికిన్ని హృదయములుపూర్తిగామారవలెను-ఇట్లుజరిగినచో మిక్కిలి సౌఖ్యకరమైన పరిస్థితులుఏర్పడును-

రామస్వామిగారు [illegible] ఇట్లుచెప్పిరి-నేనుకేవలముఫోనోగ్రాముగా పోవుటలేదు-భారతదేశములో నేడుజరుగుచున్న వానిని యథార్థముగ నేను తెలియజేసెదను- కాంగ్రెసుఅభిప్రాయమును ముస్లిములఅభిప్రాయమును ఇతర రాజకీయపక్షముల అభిప్రాయములను నేను తెలియజేసెదను-బ్రిటిషుయుద్ధమంత్రివర్గములోను పసిఫిక్ యుద్ధసమితిలోను నాతోడివారలకు ఈ పరిస్థితినిఎంతోచక్కగా తెలియజేసెదను.

ఆనందభవన్ సోదా

అలహాబాదు, అగస్టు౩౦:-

అలహాబాదుజిల్లామేజస్ట్రేటు [illegible] ... ఆనందభవనమును సోదాచేసిరి- [illegible]

(అ-ప్రె)

సర్. సి. పి. రామస్వామిఅయ్యర్ గారు

సైవ-రు అగస్టు ౨౦వ తేదిఉదయము తిరు వాన్కూరుదివానుపదవి స్వీకరించిరి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B.A. B.L.